Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 69 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 09-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క



- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించుదామన్న భట్టి

2

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు: రాహుల్ గాంధీ



- బీజేపీతో కలిసి పనిచేసే వారిని బహిష్కరిస్తామన్న రాహుల్ గాంధీ
- బాధ్యతలు నెరవేర్చేంత వరకు అధికారం ఇవ్వాలని అడగకూడదన్న రాహుల్ గాంధీ
- గుజరాత్ ప్రజలు బీజేపీ 'బి' టీంను కోరుకోవడం లేదని వ్యాఖ్య

2

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

## - రేవంత్ రెడ్డి



అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు రాణించాలంటే చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నూతన భవన నిర్మాణాలకు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉందని, ఈ వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

మిగతా 2లో

- కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉంది : సిఎం రేవంత్‌రెడ్డి
- మహిళలు రాణించాలంటే చదువుకోవాలన్న రేవంత్ రెడ్డి
- మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడి
- అవకాశం ఇస్తే మహిళలు నిరూపించుకుంటారని వ్యాఖ్య



## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

**హైదరాబాద్:** తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.

అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా

మిగతా 2లో



## భారత నారీ శక్తి ప్రతీక ఆరుగురు మహిళలు

**హైదరాబాద్:** వివిధ రంగాల్లో విజయపరంపర సాగిస్తూ భారత నారీ శక్తి కి ప్రతీకలుగా నిలిచిన ఆరుగురు మహిళా మణులు ప్రధాని మోదీ సోషల్ మీడియా లో చోటు చేసుకుని ప్రశంసలు అందుకున్నారు. వారిలో చదరంగం క్రీడాకారిణి నుంచి సైన్స్, పారిశ్రామిక రంగం, మహిళా సాధికారత సాధించిన వారు ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రశంసలు పొందిన వారిలో చదరంగం గ్రాండ్ మాస్టర్ ఆర్. వైశాలి, వ్యవసాయ పారిశ్రామికవేత్త అనితా దేవి, అణుశాస్త్రవేత్త ఎలినా మిశ్రా,

మిగతా 2లో

## తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు: రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్



- నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై స్టాలిన్, రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి
- హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని వ్యాఖ్య

2లో

## ఎస్ఎల్‌బీసీ వంటి క్లిష్టమైన సొరంగ ప్రమాదం ఎక్కడా జరగలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి



- సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- చివరి 50 మీటర్లలో సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తున్నాయని వెల్లడి
- రోబోలతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నట్లు వెల్లడి

2లో




## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు: చంద్రబాబు


- మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
- నేడు మహిళా దినోత్సవం
- మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి

2

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే : హరీష్ రావు



2లో



## 300 ఏళ్లుగా వాళ్లకు దేవుడి దర్శనం దక్కలేదు

2లో

## ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500



2లో

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం: రేవంత్ రెడ్డి

పేట్టడం గొప్ప కీర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని, వారిలోనూ వ్యాపారవేత్తలుగా రాణించే సత్తా ఉందని, తప్పక వారికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు నూతన భవనాలకు శనివారం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కటాయిస్తున్నా మన్నారు. ఈ యూనివర్సిటీ అంతర్జాతీయ యూనివర్సిటీలతో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన ప్రతి ఆడబిడ్డ ప్రపంచ స్థాయిలో రాణించాలన్నారు.రెండున్నరేళ్లలో వర్సిటీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. వర్సిటీ నిర్మాణానికి నిధుల ఢోకా ఉండదని రేవంత్ తెలిపారు. అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని రేవంత్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని సిఎం రేవంత్ తెలిపారు. రాజకీయాల్లోకి కూడా మహిళలు కూడా రావాలని, మహిళలు ఐఏఎస్ అయినా మంత్రులు అయినా అవకాశం వచ్చిన వాళ్లు చిత్తశుద్ధి నిరూపించుకొని నిలబడుతున్నారన్నారు.

**మహిళలకు ఏ పాత్ర ఇచ్చినా సమర్థవంతంగా...**

మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. మహిళలకు ఏ పాత్ర ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించామన్నారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అవసరమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించామని సిఎం రేవంత్ గుర్తు చేశారు.

రెండున్నరేళ్లలో చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నిర్మాణాలు పూర్తి కావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశానని ఆయన స్పష్టం చేశారు. యూనివర్సిటీ నిర్మాణంలో నిధులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత తనదని చదువుల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని సిఎం రేవంత్ అన్నారు.

# పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన గుజరాత్ పర్యటన సందర్భంగా నవ్‌సరీలో లఖ్‌పతి దీదీలను కలిశారు. మహిళా సాధికారతపై ప్రశంసలు కురిపించారు. మహిళల ఆశీర్వాదమే తన అతిపెద్ద ఆస్తి అని చెబుతూ, తాను అత్యంత ధనవంతుడిని అని ప్రధాని అన్నారు. మహిళా దినోత్సవం నాడు నిర్వహించిన ఈ కార్యక్రమం దేశంలోనే తొలిసారిగా మహిళా పోలీసులు మాత్రమే భద్రతా ఏర్పాట్లను నిర్వహించారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు. బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ %-% గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు: రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్:** నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినప్పటికీ ఒక్క పార్లమెంటు స్థానం కూడా తగ్గదని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజనపై అసంబద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.

హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు చెప్పారు. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని ఆయన తెలిపారు.

పార్లమెంటు సమావేశాల అనంతరం ఈ పది జాతీయ రహదారులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ రహదారుల ప్రారంభోత్సవానికి గడ్కరీ రానున్నారని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం విషయమై కూడా గడ్కరీతో చర్చించామని, భూసేకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 50 శాతం వ్యయాన్ని భరిస్తుందని అన్నారు. ఫ్లై ఓవర్ల కింద భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదని వెల్లడించారు. జనగాం - దుద్దెడ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తే త్వరగా రోడ్డు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ తమకు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు.

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం కానుందని చెప్పారు.

# ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు: చంద్రబాబు

**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేక పోయానని... తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

**పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన 'శక్తి' యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు. ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు.

మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. ఇవాళ చంద్రబాబు కొత్త జిల్లాపై స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు. కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టు పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో మీటింగులు జరిపినా... కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటే మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు.

క్షేత్రస్థాయిలో కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం, మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము? అంటూ నిలదీశారు.

# 300 ఏళ్లుగా వాళ్లకు దేవుడి దర్శనం దక్కలేదు

**పశ్చిమబెంగాల్ :** స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఇప్పటికీ దళితుల పట్ల కులవివక్ష కొనసాగుతోందంటే ఆశ్చర్యం కలగక మానదు. పశ్చిమబెంగాల్ లోని తూర్పు బుర్ద్వాన్ జిల్లాలోని కట్టోవా, ఇతర గ్రామాల్లో దాదాపు 130 దళిత కుటుంబాలు కులవివక్షకు గురవుతున్నాయి. ఆ ప్రాంతంలో 300 ఏళ్లనాటి శివాలయం ఉంది. దళితులకు మాత్రం అందులోకి ప్రవేశం లేదు. శివరాత్రి నాడు శివాలయంలో ప్రవేశించేందుకు దళిత కుటుంబాలు సిద్ధపడి, పోలీసు, గ్రామ పెద్దల సహకారం కోరినా.. దేవాలయంలోకి అడుగు పెట్టే అవకాశం లేకపోయింది. కానీ, ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గిధగ్రామ్ లోని దాస్పరా ప్రాంతంలో అందరి ఇంటిపేర్లు దాస్‌తో ఉంటాయి. వారంతా చెప్పులు కుట్టే, నేత పనిచేసేవారు, వ్యవసాయకూలీలు, పశువుల కాపరులు. వారిని తక్కువ కులాలవారు అన్న సాకుతో అగ్రకులాలవారు శివరాత్రినాడు గిధేశ్వర్ శివాలయంలోకి రానివ్వడంలేదు. శివరాత్రి నాడు అనుభవం నేపథ్యంలో వారు పోరాటానికి సిద్ధమయ్యారు. రాష్ట్రప్రభుత్వం ఈ వివక్ష రూపమాపని పక్షంలో కోర్టులకు ఎక్కి, న్యాయపోరాటం సాగిస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక బెంగాల్ లో కులవివక్షకు తావులేదు. రాజ్యాంగం 25 అధికరణం ప్రకారం పౌరులందరికీ తమ ఇష్టమైన దైవాన్ని పూజించుకునే స్వేచ్ఛ వారి మౌలిక హక్కు. కానీ, ఈ ప్రాంతంలో 300 ఏళ్లుగా దేవాలయంకి అగ్రకులాలవారు రానివ్వడం లేదు. ఫిబ్రవరి 26న శివరాత్రి నాడు వివక్షకు గురవుతున్న కుటుంబాలవారు దేవాలయంలో ప్రవేశానికి సిద్ధమయ్యారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, పోలీసుల సమక్షంలో రెండు వర్గాలమధ్య ఓ అంగీకారం కుదిరినా, అది కాగితానికే పరిమితమైంది. శివరాత్రి సందర్భంగా జాతర జరుగుతున్నందువల్ల, దళితులు దేవాలయంలో ప్రవేశించే ప్రయత్నం చేస్తే.. శాంతి భద్రతల సమస్యకు దారితీస్తుందని, ఆ కుటుంబాలను పోలీసులు, గ్రామాధికారులు హెచ్చరించారు. తర్వాత వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులను అగ్రకులాలవారు ఇబ్బందుల పాలు చేస్తున్నారు. మార్చి 7న జాతర ముగిసిన తర్వాత, దేవాలయంలో ప్రవేశించేందుకు వారిని రమ్మన్నా.. పోలీసులు, బిడివోతో కలిసి వెళ్లినా.. దేవాలయం గేటు మూసి,తాళం వేశారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఉండడంతో దళితులు వెనుదిరిగారు. అగ్రకులాల గ్రామస్తుల హెచ్చరికలతో దాస్‌లనుంచి పాల సేకరణ కంపెనీలు పాలు కూడా సేకరించడం లేదు. దీంతో దాదాపు 30-40 కుటుంబాలునష్టపోతున్నాయి. 300 ఏళ్లుగా దళితులు ఎన్నడూ గుడిలో ప్రవేశించలేదని, ఆ ఆచారాన్ని ఉల్లంఘిస్తే.. గ్రామంలో అశాంతి తలెత్తే ప్రమాదం ఉందని,అందువల్ల పాలనా యంత్రాంగం జాగ్రత్తగా వ్యవహరించాలని ఆలయకమిటీ సభ్యుడు దీనబంధు మండల్ అంటున్నారు. అన్ని వర్గాలను ఒప్పంచడానికి కొంత కాలం పడుతుందని మంగళ్ కోట్ ఎమ్మెల్యే అపూర్వ చౌదరి అన్నారు. కాగా, కులవివక్ష తొలగించి, తమకు న్యాయం చేయాలని దాస కుటుంబాలు కోరుతున్నాయి.

# ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500

**- అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ**

**- మహిళా సమృద్ధి యోజనను త్వరలో అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి**

**- మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్న రేఖా గుప్తా**

**హైదరాబాద్:** అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. ఎన్నికల సమయంలో అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ హామీని త్వరలో నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సహాయం పథకాన్ని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం అమలు పర్యవేక్షణకు తన నేతృత్వంలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీలో ఆశిష్ సూద్, పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదుకు ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని ఆమె తెలిపారు.

# తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన తెలంగాణ ఎంపీల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క ఎంపీలందరికీ నిన్ననే ఆహ్వానం పంపించారు.

# గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు: రాహుల్ గాంధీ

**గుజరాత్ :** లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన గుజరాత్ పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు.

గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని, సరైన ప్రత్యర్థి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

# భారత నారీ శక్తి ప్రతీక ఆరుగురు మహిళలు

అంతరిక్ష శాస్త్రవేత్త శిల్పి సోని, న్యాయవాది అంజలీ అగర్వాల్, గ్రామీణ ఎంటర్ ప్రెన్యూర్ అజితా షా ఉన్నారు. వారు సాధించిన విజయాలు, వారి వివరణలు ఆ ట్విట్టర్ లో చోటు చేసుకున్నాయి. గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద సోదరి అయిన వైశాలి, ఆరో ఏట నుంచి చదరంగం ఆడుతూ, పలు టోర్నమెంట్ లలో గెలుపొందారు. అభ్యాసంతో ఏదైనా సాధించవచ్చునని, మహిళలు ఇంకా ఈ రంగంలో రాణించవచ్చునని పేర్కొంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తన విజయానికి ప్రథమ సోపానం అని పేర్కొంది. బీహార్ కు చెందిన అనితాదేవి వ్యవసాయంపై మక్కువతో వ్యవసాయ పారిశ్రామికవేత్తగా నిలిచారు. స్వావలంబన, గ్రామీణ ధికారకత సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. మధోపూర్ వ్యవసాయ ఉత్పత్తుల కంపెనీ లిమిటెడ్ స్థాపించి తన గ్రామంలోనే వంద మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. మఖానా తామరగింజల ద్వారా పాప్ కార్న్ వంటి పౌష్టికాహారం ద్వారా సావలంబన సాధిస్తున్నారు. సైంటిస్ట్ లు ఎలినా మిశ్రా, శిల్పి సోని సైన్స్ రంగంలో మహిళలు పాల్గొనాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. న్యూక్లియర్, సైన్స్ టెక్నాలజీలోకి మహిళలు రావాలని కోరారు. మిశ్రా న్యూక్లియర్ సైంటిస్ట్. రిమోట్ హెల్త్ కేర్ లో మెడికల్ అప్లికేషన్స్ వంటి పలు ప్రాజెక్టులు చేపట్టారు కాగా, శిల్పీ సోనీ అంతరిక్ష పరిశోధన సైంటిస్ట్. గత 24 ఏళ్లుగా ఇస్రోలో పనిచేస్తూ అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలలో కీలక పాత్రవహించారు. న్యాయవాది అంజలీ అగర్వాల్.. ప్రతి మహిళ గౌరవంగా, స్వాతంత్రంగా తమ జీవితాలను సాగించాలని కోరారు.వికలాంగులకు మౌలిక సదుపాయాల కల్పనకు న్యాయపరంగా కృషి చేస్తున్నారు. ఇక ఫ్రాంటియర్ మార్కెట్స్ వ్యవస్థాపకు రాలు సిఈఓ అజిత షా ఆర్థికంగా మహిళలు సావలంబన సాధించాలని కోరుతున్నారు. మేరీ సహేలీ యాప్ ద్వారా గ్రామీణ మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు. దేశ భవిష్యత్ తీర్చి దిద్దడంలో మహిళలు కీలక పాత్రవహించాలని సూచిస్తున్నారు. వీరు భారత నారీ శక్తికి ప్రతీకలు.. ఇటువంటి వారివల్లనే వికసిత భారత్ సాధ్యం కాగలదని ప్రధాని పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నట్లు మోదీ వివరించారు.

# ఎస్ఎల్‌బీసీ వంటి క్లిష్టమైన సొరంగ ప్రమాదం ఎక్కడా జరగలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్:** ఇప్పటి వరకు జరిగిన సొరంగ ప్రమాదాల్లో ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని తెలిపారు. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే:హరీష్ రావు

**హైదరాబాద్:** ఏటా 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ తీరు చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉందని, బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది..? అని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని అన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ. 2500 ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారని నిలదీశారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైందని విమర్శించారు.

గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కెసిఆర్ మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో%ొా%కెసిఆర్ కిట్టు బంద్ అయ్యింది, కెసిఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది, బతుకమ్మ చీరెలు బంద్ అయ్యాయి,ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది..ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది..పింఛన్ల పెంపు బంద్ అయ్యింది..కడుపు కోతలు మల్లా పెరిగినయి, పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది..నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైందని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు.

.ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్ధాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని వ్యాఖ్యానించారు. అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే నేడు జరిగే ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో హామీల అమలుకు కచ్చితమైన తేదీలను ప్రకటించాలని అన్నారు. ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ చేసిన మోసానికి గాను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో యావత్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే



## పాఠాలు పెడదారి. గుణపాఠమే దారి



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : వరుసగా జరిగిన మానవవాదుల హత్యలు, హేతువాదులపై దాడులు, ఆలోచనా పరులైన రచయితలపై ఒత్తిళ్లు, నోట్ల రద్దు, జిఎస్‌టి, బ్యాంకుల దివాలా, రైతుల లాంగ్ మార్చ్ వంటివన్నీ భవిష్యత్ చీకటిగా ఉండబోతోందని హెచ్చరిస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అందుకు కారణం కేంద్ర మంత్రుల ఉపన్యాసాలు ఒక కారణమైతే, వివిధ రాష్ట్రాలలో పాఠ్యపుస్తకాలలోని అంశాలు మరొక కారణం! దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పాఠశాల పాఠ్యపుస్తకాల్లో అసంబద్ధమైన అంశాలు, అసత్యాలు ఎలా చోటు చేసుకున్నాయో గమనించండి.

పదమూడు పదిహేను సంవత్సరాల మధ్య వయస్సున్న బాల బాలికలకు తప్పుడు సమాచారం అందించడమంటే, వారిని తప్పుడు వ్యక్తులుగా తయారు చేయడమే కదా? గుజరాత్‌లో యాభై వేల మంది చదువుకునే ఒక సామాన్య శాస్త్ర పాఠ్యగ్రంథంలో రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో జపాన్, అమెరికాపై అణుయుద్ధం ప్రకటించిందని ఉంది.

వక్రీకరించిన చారిత్రక అంశాలు చదువుకుని భావిభారత పౌరులు ఎలా తయారవుతారన్నది ఆందోళనపడాల్సిన విషయం.అదే విధంగా స్త్రీల గౌరవాన్ని దిగజార్చే అంశాలు పాఠ్య గ్రంథాల్లో చేర్చడం వల్ల భవిష్యత్‌లో మహిళల పరిస్థితి ఏమిటి? రాజస్థాన్‌లో బోధిస్తున్న ఒక పాఠ్యగ్రంథంలో స్త్రీలకు గాడిదలకు పోలిక చూపబడింది. ఉదయం నుండి రాత్రి వరకు స్త్రీలు గాడిదల్లా చాకిరి చేయాల్సి ఉంటుందని హిందీ పాఠ్య పుస్తకంలో సెలవిచ్చారు. గాడిదలకు చెట్టుకింద కాసేపు విశ్రాంతి నివ్వొచ్చు. కాని స్త్రీలకు ఇవ్వకూడదు 'పాపం గాడిదలు పారిపోయినా వెంటనే మళ్లీ దొరుకుతాయి. వాటికి స్త్రీల వలే పుట్టింటికి పారిపోయే సౌకర్యం లేదు' అని ఆ పాఠం రాసిన రచయిత ఓ చమక్కు విసిరాడు.

ఆ విషయాన్ని కిందిస్థాయి నుండి పైస్థాయి అధికారుల దాకా అందరూ ఆమోదించారు. కాస్త సున్నిత మనస్కులు, ఇంగిత జ్ఞానం ఉన్న ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ఎవరైనా ఉంటే ఆ పాఠం పిల్లలకు ఎలా చెపుతారు? మనసు చంపుకుని ఉద్యోగ ధర్మంగా, పాఠం చెప్పడమంత శిక్ష మరొకటి ఉండదు కదా? 'పిల్లల పాఠంలో అలాంటి అంశం ఎందుకుందని' ఒక జాతీయ పత్రికా విలేకరి సంబంధిత అధికారిని అడిగితే "ఏదో పిల్లలకు కాస్త సరదాగా ఉంటుందని అలా పెట్టి ఉంటారని అదో పెద్ద విషయమా? " అని ఎదురు ప్రశ్నించాడు. "భార్యలు గాడిదల్లాంటి వారు" అన్న వాక్యంలో అతనికి ఏ తప్పూ కనిపించలేదు. బిజెపి ప్రభుత్వాలున్న గుజరాత్, రాజస్థాన్‌లలో అధికారులకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు అలాగే కేంద్ర ప్రభుత్వం వారికీ ఎవరికీ అందులో తప్పే కనిపించలేదు. వీళ్లంతా ఆధునిక మనువాద ప్రతినిధులన్న మాట!

సెంట్రల్ బోర్డ్ ఫర్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) పాఠ్య పుస్తకంలో పది, పదకొండేళ్ల పిల్లలు చదువుకునే పుస్తకంలో మాంసాహారం తినేవారి వల్ల సమాజంలో దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఉంది. మాంసాహారం తీసుకునేవారు అవలీలగా అబద్ధాలు చెపుతారని, ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోరని, అల్లర్లు, అలజడులూ సృష్టిస్తారని, ముఖ్యంగా లైంగిక దాడులకు పాల్పడుతారని, వారికి నిజాయితీ, నిబద్ధత ఉండవని, ఊరికే ఆవేశపడి బూతులు మాట్లాడుతారని ఉంది. ఇలా దోషాలన్నీ మాంసాహారులకు అంటగట్టి పసి మనసుల్ని ప్రభావం చేయడం ఏ సబబు? ఏ ఆహారం తీసుకుంటే ఏఏ లాభాలున్నాయి? ఎందులో ఎన్ని నష్టాలున్నాయి? అనేది శాస్త్రీయంగా వివరించాలి. ఆహారం ఎంచుకునే స్వేచ్ఛ పిల్లలకు ఇవ్వాలి.

అంతేగాని, నైతికంగా దిగజారిన వారి లక్షణాలన్నీ గుదిగుచ్చి మాంసాహారులకు ఆపాదిస్తే, అది నిజమైపోదు కదా? ఒక రకంగా చూస్తే మాంసాహారులు శాఖాహారులు ప్రపంచంలో సమానంగా ఉండి ఉంటారు. లేదా మాంసాహారులు సంఖ్యే ఎక్కువగా ఉండి ఉంటుంది. అట్లని శాఖాహారులంతా సచ్చీలురు, సత్యవ్రతులు, సత్ప్రవర్తన గల మహనీయులు కాదు గదా? ఈ విషయమే సిబిఎస్ఇ డైరెక్టర్‌ని అడిగితే 'పాఠ్యాంశాలపై దేశంలో నియంత్రణ లేదని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాషలో విషయాలు ఒక్కో రకంగా ఉన్నాయని ఒప్పుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బయి ఏళ్లయిపోయినా బాలబాలికలకు చెప్పాల్సిన పాఠ్యాంశాలపై నిర్దుష్టమైన ప్రణాళిక లేకపోవడం ఘోరం! ప్రభుత్వాలు మారినప్పుడల్లా అంశాలు, వక్రీకరణలు మారుతూ ఉండడం మరో ఘోరం!

మధ్య భారతంలోని చత్తీస్‌గఢ్‌లో హైస్కూలు విద్యార్థుల పాఠ్య గ్రంథంలో 'దేశంలో నిరుద్యోగ సమస్యకు మూల కారణం మహిళలు' అని ఉంది. మహిళలు అన్ని రంగాల్లో విజృంభించడం వల్ల అన్ని రకాల ఉద్యోగాల్లో చేరుతూ ఉండడం వల్ల పోటీ ఎక్కువైంది. అభ్యర్థుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. ఫలితంగానే నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని ప్రభుత్వం వారు నిర్ధారించారు. స్త్రీ, పురుషులందరూ దేశ పౌరులైనప్పుడు పౌరులకు సమాన హక్కులున్నప్పుడు అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు పని చేయాలి. ఉద్యోగావకాశాలు కల్పించాలి. అంతేగాని, మహిళలు చదువుకుని ఉద్యోగాలకు పోటీపడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందనడం అసంబద్ధంగా ఉంది.

స్త్రీలను గాడిదలని, వారి వల్లే ఉద్యోగాలు లేకుండాపోయాయని, మాంసాహారులంతా నీతిమాలిన వారని చెపుతూ ఏ సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వం కలలు కంటోంది? జనాభాలో సగభాగమైన మహిళల్ని హీనంగా చూపిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించగలరా? పాఠశాల స్థాయి నుండే పిల్లలకు అసత్యాలను నూరిపోస్తే పర్యవసానం ఎలా ఉంటుంది? ఎలాగైనా సరే మళ్లీ మనువాదన్ని నిలబెట్టే ప్రయత్నం బిజెపి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్నట్టుగా లేదూ? ఇలాగైతే భవిష్యత్తంతా అంధకారమే కదా? అచ్చేదిన్ స్వచ్ఛభారత్ నినాదాల కింద ఎంత మురుగు పేరుకుపోతోందో ప్రజలు తెలుసుకోవాల్సి ఉంది. ఒక్కటంటే ఒక్కటి ముందడుగు వేయకపోగా, దేశం వెయ్యడుగులు వెనక్కి వేస్తున్నట్టుగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులూ నిజాలు గ్రహించి, పిల్లలకు వాస్తవాలు చెప్పాలి. వారికి హేతుబద్ధంగా ఆలోచించడం నేర్పాలి!

### సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వంకై పోరాడుదాం

### మహిళలపై హింసను వ్యతిరేకిద్దాం




సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.అంతర్జాతీయ శ్రామిక మహిళల హక్కుల కోసం కమ్యూనిస్టు మహిళ నాయకురాలు క్లారా జట్కిన్ నాయకత్వంలో ఏర్పడిన 1911 మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవం స్ఫూర్తితో ఉద్యమిద్దాం.2025 మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో బాలికల కళాశాల హాస్టల్ లలో ప్రగతిశీల మహిళా సంఘం సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కై పోరాడుదాం! మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాడుదాం!! అనే అంశం పైన నిర్వహించిన సదస్సుల లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వై గీత అన్నారు.ప్రపంచ మహిళా ప్రజాస్వామ్య పోరాటాల్లో మమేకమవుదాం

సామ్రాజ్యవాదానికి, యుద్ధ ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాంపని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నియంత్రించాలి ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలిమహిళలకు రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలిగ్రామాలలో బెల్ట్ షాపులను రద్దు చేయాలి సంపూర్ణ మద్య నిషేధానికి పాటుపడాలిసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమానత్వానికై పోరాడుదాం అన్ని పిలుపు ఇచ్చారు

## ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు....

### ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు....

### - మహిళలే ఈ సృష్టికి మూలం....

**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్** : గంజీపేట రాజు ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ,బాసు శ్యామల, హనుమంతు నాయుడు గారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం నందు శనివారం మహిళా దినోత్సవం వేడుకలు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గంజిపేట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరై,కళాశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు....– ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....

– మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు...స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు.మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని బాసు శ్యామల పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,తిరుమలేష్,వీరేష్ గౌడ్,ఆకే పోగు రాజు,గంగాధర్,ప్రవీణ్, వెంకటేష్,మన్యం,ఉరుకుందు, కామేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





## మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన సభలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పేర్కొన్నారు








**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలకు ఆట పోటీలు మరియు సంగీతం మరియు నృత్యాల పోటీలను నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి విచ్చేసిన మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఏ రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే అన్నారు, మహిళలు ఇంటి గౌరవాన్ని కాపాడుతారని, ముఖ్యంగా మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని వారు అన్నారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్నారన్నారు, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని మా ప్రభుత్వ ఉద్దేశం, మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే ఆట పోటీల్లో గెలుపొందిన మహిళల అందరికీ బహుమతులను ప్రధానం చేశారు అనంతరం మహిళా దినోత్సవానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే దంపతులు శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలు అందరు మహిళల పట్ల ఇంత శ్రద్ధతో ఇంత అభిమానంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు ఏ నాయకుడు చేయలేని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేసినందుకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి మా మహిళా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆనంద్ స్వరూప్ షెట్కార్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,రమేష్ చౌహాన్, సంగన్న న్యాయవాది,శివ రాథోడ్,శ్రీకాంత్ రెడ్డి,స్వప్న,పల్లవి పరుశురాం మాజీ సర్పంచ్లు, వాణి సంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,మరియు వివిధ మండలాల ఎఈఓలు, వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో సాధించాలి

### -పట్టుదల ఉంటే మహిళలదే పై చేయి

### -మహిళలపై చిత్తశుద్ధితోనే ఉచిత బస్ ప్రయాణం కల్పించాం

### -మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

సత్యమేవ జయతే:మెదక్ మహిళలు అన్ని రంగాల్లో సాధించాలని... పట్టుదల ఉంటే ప్రతి విజయం మహిళదేనని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకోని మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివదయాల్ పుష్పగుచ్చాని అందజేసి స్వాగతం తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ప్రతి రంగంలో మహిళలు ముందువరుసలో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ లు రాగి అశోక్, లక్ష్మినారాయణ, ఎస్.డి. క్రిష్ణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బాని, హరిత, వేదావతి, స్వరూప, సాదిక్, మైసన్, ఉమర్, తాహేర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ కుటుంబాని ఆదుకుంటాం.


మెదక్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పిట్లంబేస్ కు చెందిన కిరణ్ హైద్రాబాద్ ఆసుపత్రికి తీసుకెల్తుండగా మార్గమధ్యలో చనిపోయిన విషయాని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్ళి కుటుంభ సభ్యులను ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతి చెందడం బాధాకరం అని ఆయన అన్నారు. కుటుంబాని అన్నివిధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు.








# మహిళా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు







సత్య మేవ జయతే మనూర్ మనూర్ మండల పరిధిలోని బాదాల్ గావ్ గ్రామం లో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా మహిళా మనులందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు మహిళల కోసం అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు,ఇప్పుడున్న కాలంలో చాలావరకు బాల్యవివాహాలు తగ్గయని, ప్రతి ఒక్కరూ పిల్లలకు తప్పకుండా కనీసం డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహాలు చెయ్యద్దు అయితే వాళ్లకు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలని మరియు వారికి పుట్టబోయే పిల్లలకు కూడా ఎంతో కొంత విద్య పట్ల సహాయం చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా లో మన నారాయణఖేడ్ నియోజకవర్గంనికి అందులో బాదల్ గావ్ గ్రామానికి ఉత్తమ మహిళల గ్రామంగా ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ ఇది జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరియు దేశస్థాయిలో ఈ గ్రామానికి మరింత పేరు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండలాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, దిగాంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్లు, అశోక్ రెడ్డి %జూఋఎం%,చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి, విష్ణువర్ధన్ రెడ్డి,దత్తు రెడ్డి,విజయ్ కుమార్, నింగప్ప పాటిల్,జి ప్రభు,ఏ.కృష్ణ,డా.అమృత్,డా. తుకారాం,గ్రామ యువనాయకుడు పవన్ కుమార్ మరియు, బాదల్ గవ్ గ్రామ మహిళా మణులందరూ, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీయే రాజమార్గం అన్న

### న్యాయమూర్తి రుబినా ఫాతిమా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జ్-మెదక్. కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్






సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో తేదీ:08-03-2025 రోజున నర్సాపూర్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది.

న్యాయమూర్తి రుబీనాఫాతిమా చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కం - సీనియర్ సివిల్ జడ్జ్, మెదక్ లోక్ అదాలత్ ఇంచార్జ నర్సాపూర్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ మాట్లాడుతూ తేదీ: 08 -03- 2025 రోజున జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చెయ్యదగ్గ కేసులలో ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని కేసులను తొలగించుకోవచ్చు అన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో తగదాలు పడి కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీయే రాజమార్గమని, శాంతియుతంగా మాట్లాడుకుని,

కోపాలను పక్కనపెట్టి, ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం పలు పోలీస్ కేసులు, బ్యాంకు కేసులు పరిష్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలోఆర్. రాఘవేంద్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సాపూర్, పి. సుధాకర్ అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది,బి.లింగం, సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ నర్సాపూర్,మధుకర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివంపేట్,రంజిత్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కౌడిపల్లి, ఎం.డి.మిస్బోదిన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిలప్ చెడు, ఎం.డి.కాజా అజీజ్ హైమద్ నర్సాపూర్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్. మధు శ్రీ లోక్ అదాలత్ బెంచ్ మెంబర్,స్వరూప రాణి లీగల్ సర్వీస్ న్యాయవాది,డి. శ్రీధర్ రెడ్డి, బార్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్నర్సాపూర్,న్యాయవాదులు: ఏ.అంజిరెడ్డి,ఇక్బార్ అలీ జాఫర్,ఆర్. శ్రీనివాస్రెడ్డి,జి.శ్రీనివాస్ గౌడ్,కే.ప్రకాష్,ఏ.శ్రీనివాస్,ఈ.సత్నారాయణ,ఏ.ఆనంద్కుమార్,వి.ప్రభు, కె.రాజునాయక్,ఎం.డి.ఆరిఫ్,ఏ.సాయిరాం,జె.రవి నాయక్,ఎస్. నిష్కల్- ఎస్,బి,ఐ, ఆర్,బి,ఓ, సిద్దిపేట్, నాగలక్ష్మి మేనేజర్ ఎస్.బి.ఐ. నర్సాపూర, బ్యాంక్ అధికారులు భాస్కర్ మహేష్ రాజేష్, నర్సాపూర్,కోర్టు సూపర్డెంట్, మహమ్మద్ జలీల్ హైమద్, కే.పద్మావతి, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ కక్షిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసుల వివరాలు.


1) సి.సి.-ఐపిసి ౦17
2) ఓ.ఎస్. ౦01
3) సి.సి అడ్మిషన్ కేసులు:21 రూ:24000/-
4) ఎస్.టి.సి అడ్మిషన్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:94 రూ:47000/-
5) బ్యాంక్ పి ఎల్ సిస్ మనీ రికవరీ,04, రూ:1,94000/-

మొత్తం కేసుల పరిష్కారం:137
మొత్తం కేసులలో వచ్చిన రూ:265000/-

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

### నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి
### సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ





సత్యమేవ జయతే:మెదక్ ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు? ఏం అయ్యింది? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా.. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు.యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మణులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## సిద్ధలూరు పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమార్,




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.

వికారాబాద్ మండలంలోని సిద్ధలూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మహిళల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ప్రసన్నకుమార్ మాట్లాడుతూ

స్త్రీ లేకపోతే జన్మ లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టే లేదు అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దులూరు గ్రామంలో మహిళలు సంఘాలు తదితరులు కలిసి సన్మానించి సత్కరించగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళ యొక్క ఔన్నత్యాన్ని గుర్తు చేస్తూ మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఉన్న గొప్పదనాన్ని గుర్తించి ఇచ్చి మహిళలకు ఉన్న ఔన్నత్యాన్ని నిరూపించాడని, కావున మానవులైన మనము దేవి స్వరూపులుగా గుర్తించి, వారి పట్ల సహృదయమైన భావము కలిగి ఉండి, వారి అభివృద్ధికి మనం అన్ని రకాలుగా తోడ్పాటు అందించాలని, మహిళలను అన్ని రంగాలలో ముందుండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా, ఇలాగే ప్రతి ఒక్కరూ మహిళల పట్ల అందరూ అత్యున్నతమైన భావాలు కలిగి ఉంటే, సమాజంలో మహిళల పట్ల చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరగవని, మహిళలు స్వేచ్ఛగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని, ఒక పురుషునికి మహిళా సపోర్టు ఎంత ముఖ్యమో, ఒక మహిళకు కూడా పురుషుని సపోర్టు అంతే ముఖ్యమని, మహిళలందరూ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశం అత్యున్నతమైన అభివృద్ధిలో కొనసాగుతుందని, దేశాభివృద్ధిలో ప్రస్తుతము మహిళల పాత్ర ఎంతో అమోఘమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున తనను, మహిళలను సత్కరించి సన్మానించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దులూరు గ్రామ మహిళలు, పాల్గొన్నారు.

## వినాయక హాస్పిటల్ మహిళా దినోత్సవాలు .

## కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న వైద్యులు ....




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. తాండూరు పట్టణం శాంతినగర్ కాలనీలో వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. శనివారం మహిళా దినోత్సవ సందర్భంగా హాస్పిటల్ చెందిన డాక్టర్ నవ్య చింత ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. హాస్పిటల్లో మహిళ వైద్యులు సిబ్బంది కేకు కట్ చేశారు హాస్పిటల్ ఎండి డా. చందర్ డాక్టర్ రవీందర్ మైల వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ వైద్యులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ తోటలో పూజకు పూజకు హాజరు అయినా మాజి ఎంఎల్ఏ మెతుకు ఆనంద్...





సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్...శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల ఎల్లమ్మ తోటలో తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరుశురామ నాగ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ వేణుగోపాల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి అనంత్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ..

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



సత్య మేవ జయతే మనూర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం తోర్ణాల్ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ సంగీత మరియు పలువురు మహిళలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లిఖార్జున్ పాటిల్, ఖలేద్, అర్జున్, నర్సింలు, సతీష్ తదితరులు కలరు

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో “అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం




సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ అంతర్జాతీయ అంతర్జాతీయ శ్రామిక శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ధర్మ సమాజ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు ఓటు హక్కు వినియోగించుకొని పార్లమెంట్, అసెంబ్లీ లో అధికార వాటా సాధించుకున్నప్పుడే సమానత్వం సాధ్యం అవుతుంది అని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్ చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అలివేలు, మహిళలు పాల్గొన్నారు.

# సమాజఅభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం.

## జన్మదిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల్ జీవుల తాండ గ్రామానికి చెందిన పరుశురాం నాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో నాగల్గిద్దా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,సిర్గాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి, మనోజ్ పటేల్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, మధు, నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్,విట్టల్, వై.స పటేల్, బక్షిరాం,కొండల్ రెడ్డి తదితరులు కలరు

## మహిళా దినోత్సవం లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ .....



. సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్....శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ , బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ నాయకురాళ్లు మరియు ఇతర మహిళలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.


ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మేక పావని చంద్రశేఖర్ రెడ్డి, వికారాబాద్ మండలం మహిళా అధ్యక్షురాలు కవిత ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి, సంతోష నర్సింలు, ప్రవళిక కృష్ణ, దమయంతి వెంకట్ మహిళా నాయకురాళ్లు రాఘవేణి గోపాల్, రమా అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి.



సత్యమేవ జయతే/హత్నూర:వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసు8కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ రాష్ట్రం బర్ధమాన్ జిల్లా టక్ పుక్కర్ గ్రామానికి చెందిన బానేశ్వర్ ముర్ము (22) గత రెండు సంవత్సరాల నుండి హత్నూర మండలం బోరుపట్ల గ్రామ శివారులో కిరాయికి ఉంటూ అపటోరియా పరిశ్రమ యూనిట్ 1 లో పనిచేస్తున్నాడు. శుక్రవారం పరిశ్రమలో డ్యూటీ చేసుకొని రాత్రి ఇంటికి వచ్చి తన రూమ్ కి వెళ్ళాడు. మరుసటి రోజు శనివారం ఉదయం పక్క రూమ్ వాళ్ళు బానేశ్వర్ రూమ్ లోకి చూడగా ఫ్యానుకు టవల్తో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నాడు. బానేశ్వర్లు కిందికి తీసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ కలహాలతో మృతి చెంది ఉంటాడని తరచూ ఫోన్లో తన కుటుంబీకులతో చిరాకు పడుతూ మాట్లాడేవారని అన్నారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

## నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాల లో అన్యువల్ డే కార్యక్రమానికి విచ్చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.






సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ మరియు మాజీ వైస్ చైర్మన్ నాయిముద్దీన్ గారు మాజీ కౌన్సిలర్ బాల్ రెడ్డి గారు పంబాల బిక్షపతి గారు రామచందర్ గారు స్థానిక నాయకులు సూరారం నర్సింలు రింగుల ప్రసాద్ జ్ఞానేశ్వర్ రాకేష్ జాన్ నాగభూషణం ఫైజాన్ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు ....

### అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి.


### అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి




సత్యమేవ జయతే: టేక్మాల్ సృష్టికి మూలం ఆధారం మహిళలేనని సమాజ నిర్మాణంలో మహిళలలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి అన్నారు.మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత అని అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారని సిఐ రేణుక రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు అని ఆమె అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి విద్యార్థులతో మహిళలతో కలసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం ఎస్ఓ బాలమణి, డాక్టర్ హర్షిత మహిళాలను సిఐ రేణుక రెడ్డి తో కలిసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ. సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు. స్త్రీలను అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆమె తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని సిఐ రేణుక రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ,టేక్మాల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆనంద్ కుమార్, నవతెలంగాణ విలేకరి కంది భాగయ్య, కృష్ణ అశోక్ రాములు మహేందర్ రెడ్డి, వేంకట్ మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కార్యదర్శులు డిమాండ్

**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు. గత నాలుగు ఐదు నెలల నుంచి బిల్లులు రాక సొంత నిధులతో గ్రామపంచాయతీ పనులను తీరుస్తున్నారు. చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న,పంచాయతీ కార్యదర్శులు, వడ్డీకి లక్షల్లో,అప్పులు చేసి గ్రామపంచాయతీ, పనులను నెట్టుకు రావడం చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. చెత్త సేకరణ ట్రాక్టర్ ఇంధనం ఆయిల్, ట్రాక్టర్ మెయింటెనెన్స్, మరియు వీధి దీపాలు, బోరు మోటర్లు, తదితరుల పనులు పూర్తి చేయాలంటే, నిధులు లేక సొంత డబ్బుతో గ్రామాల్లో పనులు పూర్తి చేయడానికి ఇబ్బందిగా ఉంది అంటునారు. పై అధికారులకు, నిధుల కొరతకుఫిర్యాదు చేస్తే, మేము పంపే ప్రపోజల్ పంపుతున్నాము,ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే మా ఇంటి నుంచి ఇవ్వాలా అని పై అధికారులు చెబుతున్నారు. అని గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు..




## 29వ డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



వరంగల్ , మార్చి 8 (సత్యమేవ జయతే)29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హనంకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి మరియు వారి కుమార్తె నాయిని విష్ణువర్ధన్ గోదా రెడ్డి పాల్గొని డివిజన్లోని పేదలకు ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ మరియు కంటి పరీక్షలను ప్రారంభించారు అనంతరం నిరంతరం 29 డివిజన్లో పాటుపడే పారిశుద్ధ కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులు అందజేశారు వారికి భవిష్యత్తులో ఏ లాంటి కష్టసుఖాలు ఉన్న తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంప్ డాక్టర్స్ మల్లికార్జున్ రెడ్డి వెంకటేశ్వరరావు డాక్టర్ సునీత వాసన్ ఐ కేర్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు నల్ల గుంట శ్రీనివాస్ ఎస్బి రఫీ ముపు సతీష్ బొమ్మ సురేష్ పాకాల లక్ష్మణ్ కావేటి దినేష్ ఎండి హాలీం ఎస్టీ సలీం సన్ ద్రగిరి సుమన్ కేశరాజు నటేష్ ఓరుగంటి శ్రీకాంత్ కందుకూరి అరుణ కో ర్రె ఆషారాణి శ్రీనివాస్ కందుకూరి అరుణ అలువాల స్వరూప రాధా సునీత కటకం సుశీల మరియు డివిజన్ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడిన కారు ఘటనలో ముగ్గురు మృతి చెందారు

వరంగల్, మార్చి 8 (సత్యమేవ జయతే)భార్య భర్త తమ ఇద్దరు పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా, భార్య స్థానికుల సాయంతో బయటపడింది. బాధితులు ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లికి చెందిన కుటుంబంగా గుర్తించారు.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమారపు ప్రవీణ్ తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి, కుమారుడు ఆర్యవర్ధన్ సాయి, తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్కు గుండెనొప్పి వచ్చింది. దీంతో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది.

స్థానికుల సాయంతో కృష్ణవేణి బయటపడింది. అప్పటికే కుమారుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని బయటకు తీశారు. కారుతో



సహా ప్రవీణ్, చైత్ర సాయి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. నీటి ప్రవాహాన్ని తగ్గించిన పోలీసులు, గజఈతగాళ్ల సాయంతో కారుతో సహా కొట్టుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయిని గుర్తించారు జేసీబీ సాయంతో కారును బయటకు తీసుకొచ్చారు కారులో



చిక్కుకుపోయిన ప్రవీణ్ చైత్రసాయి మృతదేహాలను గుర్తించారు భర్త కుమార్తె కుమారుడు మృతితో కృష్ణవేణి కన్నీటి పర్యంతమైంది ప్రవీణ్ తన కూతురు కొడుకుల ముగ్గురి మృతదేహాలను వరంగల్ ఎంజీఎం కు పోస్టుమార్టంకు పంపిన అధికారులు

## ఆర్.పి.ఐ అధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.

సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : శనివారం రోజు 08/03/2025 న మంచిర్యాల స్థానికప్రెస్ క్లబ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.కేక్ కంట్ చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకునిరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అణిచివేతకు. వివేక్షకు. లైంగిక వేధింపులను తరిమి కొట్టాలని సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు కార్మికులు. సంగటితమై సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రక్షణ కల్పించాలని. రక్షణ కల్పించడం లేదని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విమర్శించారు. ఎక్కడ చూసినా కూడా మహిళలు అణిచివేతకు, వివక్షకు గురవుతున్నారని ఆవేదన




వ్యక్తం చేశారు, మహిళా కార్మికులు, మహిళలు తెగించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)

జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక. రాజకీయ వ్యవస్థలో పురుషులతో సమానంగా ఎదగాలని అన్నారు.

పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జగ్గబుంల లలిత మాట్లాడుతూ మహిళలలా లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను పార్టీ అధ్వర్యంలో చేస్తామని మహిళల కోసం పార్టీ పనిచేస్తుందని పార్టీతో మహిళలు కలిసి సమస్యలు పరిష్కారం కోసం పార్టీ తో కలిసి రావాలని ప్రతి మహిళకు సామాజిక న్యాయం కోసం పార్టీ ద్వారా పోరాటం చేస్తామని అన్నారు..

ఈ కార్యక్రమంలో

తెలంగాణ లేబర్ యూనియన్ (టి.ఎల్.యు)

మంచిర్యాల జిల్లా జైపూర్

మండలం అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్ యాదవ్.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)

పార్టీ మహిళా విభాగం మంచిర్యాల మండల కార్యాదర్శి కల్లాంతి కవిత.

దైవల అనిత. వినోద్. లాతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయం ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ పిలుపుమేరకు పాల్గొన్న ఓబీసీ ఉద్యమ నాయకులు.

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర పర్యటనలో ఉన్న బిందెశ్వర్ ప్రసాద్ మండల్ మనవడు సూరజ్ మండల్
తో పాటుతీన్మార్ మల్లన్న నవీన్, బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్.
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
స్టూడెంట్స్ అసోసియేషన్ పిలుపుమేరకు సావిత్రిబాయి పూలే డి.ఎస్.టి ఆడిటోరియం సమావేశంలో పాల్గొన్న సూరజ్ మండల్ తో పాటు తీన్మార్ మల్లన్న మరియు
జె ఏ సి చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్, ఆర్ కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఓబీసీ స్టూడెంట్స్ జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఓబిసి ఉద్యమం గురించి జరుగుతున్న అన్యాయాల గురించి కొంత వివరించిన తర్వాత మనమందరం సూరజ్ మండల్ ఉద్యమంలో పాల్గొందామని పిలుపునివ్వడం చప్పట్లు ద్వారా మండల్ గారిని ఆహ్వానించారు.
మొదటగా సూరజ్ మండల్ గారు బీసీ రిజర్వేషన్ల గురించి సామాజిక రాజకీయ ఆర్థిక విషయాల గురించి జరుగుతున్న అన్యాయాల గురించి సుదీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. పోరాడితే తప్ప బీసీలకు న్యాయం జరగదని విద్యార్థులు మరియు పాల్గొన్న వారిని ఉద్దేశించి పేర్కొనడం జరిగింది. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ 33% మహిళలకు రిజర్వేషన్ బిల్లు రాబోతుంది మహిళలు కూడా పోరాటంలో పాల్గొని పార్లమెంటులో అసెంబ్లీలో బీసీ అత్యధిక స్థానాలు పోటీ చేసి గెలవాలని ఉద్బోధించారు. మహిళా దినోత్సవ సందర్భంగా సేవాభావంతో ఉన్న మహిళలను శాలువాతో



మేమెంటో్తో సత్కరించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుల జనగణన చేసింది తప్పులు తడకగా ఉందని బీసీలకు న్యాయం జరిగే వరకు మన శత్రువులు ఎవరో గుర్తించి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు అన్ని యూనివర్సిటీలలో విద్యార్థులు ముఖ్యంగా యువకులు ముందుకు రావాలని రాజకీయాల్లో పాల్గొంటే తప్ప బీసీలకు న్యాయం జరగదని విద్యార్థులకు చెప్పడం జరిగింది. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో పోరాడితే తప్ప మనకు అధికారం రాదు. అడుక్కుంటే అధికారం ఎవ్వరు ఇవ్వరు. తప్పక మనం ఉద్యమించి విప్లవ రూపంలో పోరాడి మన హక్కులను సాధించుకోవాలని రాజ్యాంగబద్ధంగా ఉన్న ఓటు అనే ఆయుధాన్ని వినియోగించి బీసీలు ప్రభుత్వ లెక్కల ప్రకారం 56% ఉన్న మన ఓట్లు మనం వేసుకుంటే మన సీట్లే అధికంగా ఉంటుంది . మన ఓట్లు మనం వేసుకొని అధికారం సాధించుకోవాలి.బీసీ ఉద్యమం ఇక ఆగదు ఏకం చేయాలని సదుద్దేశంతో ప్రతి బీసీకి ఐక్యవేదిక యొక్క లక్ష్యమును వివరిస్తూ ముందుకు పోతున్నాం. అధికారమే అంతిమ లక్ష్యం మనం అధికారం సాధిస్తే రాజకీయ సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగం ఉపాధి వైద్య రంగంలో కూడా బీసీలకు ముఖ్యంగా పేదలకు న్యాయం జరుగుతుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా విద్యార్థులు మేధావులు యువత విప్ల రూపంలో సూరజ్ మండల్ గారికి మద్దతుగా పోరాటం చేద్దామని విద్యార్థి లోకానికి యువతకు పిలుపునిచ్చారు. అధికారం మన లక్ష్యం సామాజిక రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి వైద్య విద్య న్యాయమే మన ముందున్న లక్ష్యం అని తన సందేశంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట నుండి కాంటెస్ట్ ఎమ్మెల్యే వట్టి జానయ్య యాదవ్ ప్రసంగిస్తూ బీసీ ఉద్యమం ఉధృతంగా చేద్దామని దానికి యుగతం ముందుకు రావాలని ప్రతి మండల జిల్లా అన్నింట బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి విద్యార్థుల్లోకం ముఖ్యంగా యువకులు న్యాయం జరిగే వరకూ పోరాడాలని చెప్పడం జరిగింది
ఈ కార్యక్రమంలో ముఖ్యులు దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్న సూరజ్ మండల్ గారు, తీన్మార్ మల్లన్న, మా జీ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఉద్యమకారుడు లక్ష్మణ్ యాదవ్, , ప్రవీణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, పెద్దలు అభిమానులు ఓ బి సి ఎస్ సి యు విద్యార్థులు పాల్గొని సమావేశం విజయవంతం చేయడం జరిగింది సమావేశం తర్వాత భోజనాలు ఏర్పాటు చేసి అందర్నీ సంతృప్తి పరచడం విశేషం.

# 50 ఏళ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం

**50 ఏళ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం**

**- మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

**- ఘనంగా లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు**

**- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం**

సత్యమేవ జయతే – సూర్యాపేటసూర్యాపేట : 50 ఏళ్లుగా ఎలాంటి వివాదం లేకుండా యాజమాన్యం లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975–2025 బ్యాచుల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన





ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం, జావీర్ అమల్, జి, కృపారావు, పి, ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్, శంకర్,వి, సైదిరెడ్డి, బి, పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

# మహిళా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు

సత్యమేవజయతేబిమనూర్మనూర్ మండల పరిధిలోని బాదల్ గావ్ గ్రామం లో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా మహిళా మనులందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు మహిళల కోసం అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు,ఇప్పుడున్న కాలంలో చాలావరకు బాల్యవివాహాలు తగ్గయని, ప్రతి ఒక్కరూ పిల్లలకు తప్పకుండా కనీసం డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహాలు చెయ్యద్దు అయితే వాళ్లకు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలని మరియు వారికి పుట్టబోయే పిల్లలకు కూడా ఎంతో కొంత విద్య పట్ల సహాయం చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే అన్నారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా లో మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి అందులో బాదల్ గావ్ గ్రామానికి ఉత్తమ మహిళల గ్రామంగా





ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ ఇది జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరియు దేశస్థాయిలో ఈ గ్రామానికి మరింత పేరు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండలాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి,మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పిఏసియస్ చైర్మన్ అశోక్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి,దత్తు రెడ్డి,విజయ్ కుమార్, నింగప్ప పాటిల్,జి.ప్రభు,ఎ.కృష్ణ,డా.అమృత్,డా.తుకారాం,జి.పవన్,మరియు ౦, బాదల్ గవ్ గ్రామ మహిళా మణులందరు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యేగా కొనసాగడం అనైతికం....

**- ఏ పార్టీలో ఉన్నాడో క్లారిటీ లేని ఎమ్మెల్యే బండ్ల...**

**- ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**

.. సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జిల్లా ప్రజలకు మహిళలకు, నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. – ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో మహిళల ఆర్థిక, రాజకీయ,సామాజిక,అభ్యున్నతికై మనమందరం అండగా నిలబడాలని ఆయన కోరారు. నిన్న గద్వాలలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గారి ఆధ్వర్యంలో వేసిన ఫ్లెక్సీలలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫోటో, మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు గారి ఫోటో వేయడం జరిగిందని, నిన్న జరిగినటువంటి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కానప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే గారి ఆహ్వానంతో ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు హాజరయ్యారని తెలిపారు.
గత నెలల్లో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, నా ఫోటోను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యానర్ లో వాడుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో సంతకం లేకుండా ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, నిన్న



జరిగినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు స్వయంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గారు వేసిన ఫ్లెక్సీలో ఒకవైపు ముఖ్యమంత్రి మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు గారి ఫోటో వేయడం జరిగిందని, మంత్రి జూపల్లి కృష్ణారావు గారు అధికారిక కార్యక్రమం లేకున్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర సొంతంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారని జిల్లా ప్రజలకు గుర్తు చేశారు. ముఖ్యంగా గద్వాల జిల్లా ప్రజలు ఎవరు ఏమి చేయరనే ప్రజలను మభ్యపెడుతూ, అధికారం,డబ్బు ఉందన్న బలంతో అహంకార ధోరణితో గద్వాల ఎమ్మెల్యే మూరత్వంగా ప్రవర్తిస్తున్నారని, ఎమ్మెల్యే దీనికి సమాధానం చెప్పాలన్నారు.
ఒక వైపేమో నేను కాంగ్రెస్ పార్టీలో లేను, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని, ఆయనే స్వయంగా ప్రకటనలు చేస్తూ, నా అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటే మరి ఇప్పుడు స్వయానా మీ సతీమణి బండ్ల జ్యోతి గారు సీఎం రేవంత్ రెడ్డి గారి ఫోటోతో పాటు, ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు గారి ఫోటో వేశారని మరి ఇప్పుడు మీ సతీమణి బండ్ల జ్యోతి గారిపై ఫిర్యాదు చేస్తారా? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నేను కాంగ్రెస్ పార్టీలో లేను బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని ప్రకటనలు చేస్తున్న ఎమ్మెల్యే మాటలన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు గారు సమర్థిస్తున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు గారు కూడా అధికారిక పార్టీలో లేని గద్వాల ఎమ్మెల్యే గారి ఇంటికి వెళ్లి ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణమేంటో బహిరంగంగా సమాధానం చెప్పాలని కోరారు. మాయమాటలతో బూటకపు రాజకీయాలతో ప్రజలను వాడుకోవద్దని, బిఆర్ఎస్ పార్టీ వేసిన పార్టీ ఫిరాయింపు కేసులో తప్పించుకోవడానికి గద్వాల ఎమ్మెల్యే నాటకం ఆడుతున్నాడని రాబోయే ఉపఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జిల్లా ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు.

## మహిళ మెడపై పుస్తెలతాడు దొంగలించే ప్రయత్నం దేహశుద్ధి చేసిన స్థానికులు.



సత్యమేవ జయతే/హత్నూర:మహిళ మెడలో నుండి నాలుగు తులాల బంగారం పుస్తెలతాడు దొంగలించే ప్రయత్నం చేసిన దుండగుని స్థానికులు దేశ శుద్ధి చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. వివరాల్లోకి వెళ్తే హత్నూర మండలం నాగారం గ్రామానికి చెందిన చిప్పల్ తుర్తి సుగుణ భర్త ఆశా గౌడ్ అనే మహిళ మెడలో నుండి ఒక వ్యక్తి పుస్తెలతాడును దొంగలించే ప్రయత్నం చేశాడు. దీంతో ఆ మహిళ పుస్తెలతాడును గట్టిగా పట్టుకోని పరుపులు చేసింది. అటువైపు వెళుతున్న స్థానికులు దొంగలు పట్టుకొని చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. దుండగుడు సంగారెడ్డి జిల్లా రాంనగర్ కాలనీకి చెందిన వ్యక్తినని అతని పేరు విజయ్ అని తెలిపినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని చర్యలు తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.

## వికారాబాద్ టీచర్ కాలనీ లో మహిళా దినోత్సవం.






వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కోటపల్లి సంతోషరాజు.. సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.వికారాబాద్ మున్సిపల్ లో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ కేకు కట్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు సంతోష రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని ఆమె పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సు సౌకర్యం కల్పించిందని ఆమె అన్నారు. మహిళలు ప్రతి విషయంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




సత్యమేవ జయతే
జననం నీవే – గమనం నీవే
సృష్టివి నీవే – కర్తవు నీవే
కర్మవు నీవే – ఈ జగమంతా నీవే
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన మల్లెపల్లి గ్రామపంచాయతీ.
కొండాపూర్ మండల్ మల్లేపల్లి గ్రామపంచాయతీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరంగల్ నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సమస్యలు వాటి పరిష్కారం గురించి చర్చించడం జరిగింది. గ్రూపులో తీసుకొనే లోన్లు సమయానికి కట్టాలని అని చెప్పడం జరిగింది. లోన్ తీసుకున్నవారు వ్యాపారం చేసి అభివృద్ధి చెందాలని ఇవ్వడం జరిగింది. మహిళలందరూ కూడా ప్రతి రంగంలో ముందు వరసలో నిలవాలని రాజకీయంగా ఆర్థికంగా, ఎదగాలని మల్లేపల్లి పంచాయతీ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఓ లీడర్స్ సత్య, విజయలక్ష్మి, కమలమ్మ, దేవమ్మ రాణి, అంగన్వాడి టీచర్స్ లావణ్య మంజుల గ్రూప్ సభ్యులు స్వప్న, లక్ష్మీ ,మంజుల ,సంగమ ,బాలమణి, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొనడం జరిగింది.



కర్ణాటక నుంచి కల్తీ సరుకు.. కాలం లేని ఫ్రూటీ ప్యాకెట్ల దందా– కొరఢా జులిపించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు– ప్యాకెట్లు, రవాణా చేస్తున్న వాహనం సీజ్– తాండూరు పట్టణ పోలీసులకు అప్పగింత... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ తాండూర్ పోలీసులు కల్తీ ఉన్న జ్యూస్ ప్యాకెట్ లను వాహనం సీజ్ చేశారు.టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని అడ్డుకున్నారు పక్క సమాచారం అందుకున్న జిల్లా పోలీసులు రెడ్ హ్యాండెడ్ దొరికారు.

సత్యమేవ జయతే



## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య






సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధికుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారంనాడు చోటుచేసుకుంది పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి పుల్కల్ ఉమ్మడి మండలంలోని బొమ్మ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన మూడు తుకారాం 65 సంవత్సరాలు వృత్తి ఓడిఎఫ్ రిటైర్డ్ ఉద్యోగి అతనికి ఐదు మంది కుమార్తెలు ఉన్నారు అందులో నుంచి ముగ్గురు కుమార్తెల వివాహం చేశాడు మిగతా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు సొంత గ్రామం బొమ్మరెడ్డి గూడెం అయినప్పటికీ ప్రస్తుతం సంగారెడ్డిలో నివసిస్తున్నారు కథ కొన్ని రోజులుగా తరచూ తమ కుటుంబంలో గొడవలు కావడంతో మనస్థాపానికి గురైన మూడు తుకారాం శనివారం మధ్యాహ్నం సమయంలో తమ సొంత గ్రామమైన బొమ్మ రెడ్డి గూడెంలో తమ స్వంత చేనులో ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు దీంతో కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అ లు ముకున్నాయి మరో ఇద్దరు కూతుళ్ల వివాహానికి ఉండడంతో అట్టి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు ప్రాధేయపడ్డారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు

## గ్రామంలో మోరిలు పరిశుభ్రంగా ఉండడం లేదు



సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్క గ్రామంలో మోరీలు పరిశుభ్రతంగా ఉండడం లేదు ప్రతి గ్రామానికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతి గ్రామానికి ఆయన ఎన్నో మంచి పనులు చేశారు అలాగే గ్రామ గ్రామాన మున్సిపల్ కార్మికులను విధుల్లో ఉంచారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ కూడా గ్రామాలలో మున్సిపల్ కార్మికులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆయన ప్రభుత్వ హయాంలోనే గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రతంగా ఉంచారు గ్రామంలో వీధి దీపాలు ప్రతినెల నెలకు బిల్లు సాంసంగ్ చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వీధి దీపాలు ఆరిపోయిన కూడా పట్టించుకునే నాధుడే లేదు అలాగే సర్పంచ్ ఎలక్షన్స్ రాకముందే సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది అదేవిధంగా గ్రామంలో ఏదైనా సమస్య చెప్పుకోవాలనుకుంటే అప్పట్లో సర్పంచి ఉండేవారు కానీ ఇప్పుడు ఏ సర్పంచికి చెప్పుకోలేక గ్రామస్తులు బిక్కుబిక్కున మొరపెట్టుకుంటున్నారు ఒకవేళ సర్పంచ్ ఎన్నికలు త్వరగా వస్తే గ్రామ సర్పంచులను ఎన్నికల్లో గెలిపించుకుంటామని ప్రతి ఒక్క గ్రామస్తులు తెలియజేస్తున్నాను

## సంగారెడ్డి ,పటాను చెరువు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం వరకు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా నిలుపుదల




సత్యమేవ జయతే/ పటాన్చెరువు మార్చి 8: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, పటాన్ చెరు మున్సిపాలిటీ ల మంగళవారం వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ శాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. మిషన్ భగీరథ పైపుల మరమ్మతు మూలంగా నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు



సమాచార హక్కు పరిరక్షణ సమితి, సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నల్గొండలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో సూర్య కిరణ్ మానసిక వికలాంగుల వసతి గృహంలో మానసిక వికలాంగులకు సేవలు అందిస్తూ, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు పోతున్నారని చెప్పారు. నేల నుంచి నింగి వరకు ఉన్న అన్ని రంగాలలో మహిళలు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ దేశాన్ని సమున్నత స్థానంలో నిలబెట్టడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు. నల్గొండలో మానసిక వికలాంగులైన విద్యార్థులకు సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో అమ్మలా సేవలు అందిస్తూ, విద్యను అందిస్తున్న ఈ మహిళా ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించినట్లు తెలిపారు.

# వేసవి దుక్కులతో.. లాభాలు బాగు..

సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : వ్యవసాయం నిత్య కృత్యం. రైతులకు పనిలేని రోజు అంటూ ఉండదు. చేయాలనుకుంటే ఏ కాలంలోనైనా పనులకు కొదవు ఉండదు. వానాకాలం, శీతాకాలం, ఎండా కాలం ఇలా అన్ని కాలాల్లో రైతులు పొలాల్లో బిజీగా గడుపుతుంటారు. వేసవిలో ఎండలకు భయపడి వ్యవసాయ పనులకు కొంత విరామం ఇస్తారు. కానీ ఆ కాలంలోనూ రైతులు చేసుకోవడానికి పొలం పనులు చాలానే ఉంటాయి. వచ్చే వర్షాకాలం నాటికి పంటలు వేయడానికి ఇప్పటి నుంచే దుక్కులు రెడీ చేసుకునే పనుల్లో నిమగ్నమై పోతారు. ఎండాకాలం పొలంలో చేసే పనుల బట్టే పంట దిగుబడి ఉంటుంది.

లోతు దుక్కులతో ప్రయోజనాలు%%వేసవిలో దుక్కులు దున్నడం వల్ల అనేక ప్రయోజనాలుంటాయని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. పంటల ఉత్పత్తి పెరగడంతోపాటు చీడ,పీడల బెడద ఉండదు. అంతేకాకుండా లోతు దుక్కుల వల్ల వర్షపు నీరు లోతుగా వెళ్లి పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. తేమ పొలాల్లో ఉండటంతో దుక్కులు దున్నుకోవడానికి సరైన సమయం ఇది.

దుక్కులను దున్నడంలోనూ రైతులు సరైన మెళకువలు పాటించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దుక్కులు సుమారు 9 అంగుళాల లోతు దున్నేలా చూసుకోవాలి. వేసవిలో లోతు దుక్కుల వల్ల నేలపై పొరల్లో ఉండే పురుగులను, తెగుళ్లు నశించే అవకాశం ఉంటుంది. నేలను లోతుగా దున్నినప్పుడు నేలలో దాక్కునే, నిద్రావస్థలో ఉండే పురుగులు, తెగుళ్లను కలగజేసే శిలీంద్రాలు ఎండల బారిన పడి నశిస్తాయి. అందువల్ల వేసవి కాలంలో పంట కోతలు పూర్తయిన వెంటనే పొలాలను దున్ని ఉంచితే తొలకరిలో నాటే పంటకు ఉపయోగకరంగా ఉంటుంది. గొర్రు, గుంటక, దతెల వంటి పరికరాలు నేల లోపలకి 3–5 అంగుళాల లోతు వరకు మాత్రమే చొచ్చుకుపోతాయి. ఇలా చేయడం వల్ల భూమి లోపల ఒకగట్టి పొర ఏర్పడుతోంది. దీనివల్ల



నేలకు నీటిని పీల్చుకునే శక్తి తగ్గుతోంది. కావున నేలను లోతుగా దున్నడం వల్ల ఈ గట్టి పొరచేధింపబడి నేలకు నీటినిపీల్చుకునే శక్తి అధికమవుతోంది. పంటల కోతల తర్వాత మిగిలిపోయిన మొదళ్లు, కలుపు మొక్కలు, రాలిపడిన ఆకుల వంటివి లోతుగా దుక్కి దున్నినప్పుడు నేలలో కలిసి కుళ్లిపోతాయి. అవి సేంద్రియ పదార్థాలుగా మారి పంటకు పోషక విలువలు అందిస్తాయి.పశువుల ఎరువులను పొలాలకు వేయాలి..

సంవత్సరం పొడవునా నిలువ చేసిన పశువుల ఎరువులను ఎండాకాలంలోనే పొలాల్లో పోయాలి. వర్షాలు పడిన తర్వాత ఆ ఎరువులను నేలపై చల్లితే మట్టిలో బాగా కలిసిపోతాయి. దీనివల్ల పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయి.

గతంలో ఎండాకాలం పొలాల్లో జీవాల మందను ఉంచేవారు. వాటి మలమూత్రాలు పంటల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని రైతులు ఇలా చేసేవారు. ప్రస్తుత రోజుల్లో పశుగణాలు తగ్గిపోయాయి కాబట్టి పొలాల్లో మందను కట్టేయడం తగ్గిపోయింది. కొన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పశువులు, గొర్రెల నుంచి వచ్చే సేంద్రియ ఎరువుల వల్ల పంటల ఎదుగుదలకు ఉపయోగపడి దిగుబడి అధికంగా ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

వేసవి దుక్కులతో పంటలు దిగుబడి..

వేసవిలో దుక్కులను లోతుగా దున్నుకోవడం వల్ల రైతులకు వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి. ఎండాకాలంలో సేంద్రియ ఎరువులను పొలాల్లో జల్లితే పంటల దిగుబడి బాగా వస్తుంది. సాగులో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## : కేపీహెచ్‌బీ కాలనీలో 13 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నైజీరియా నుంచి తీసుకొచ్చిన డ్రగ్స్‌ను హైదరాబాద్ నగరంలో విక్రయించడానికి వచ్చిన వ్యక్తితో పాటు కొనుగోలు చేయడానికి వచ్చిన వ్యక్తిని అరెస్టు చేసి%ౌ% వారి వద్ద 13 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% నైజీరియా దేశానికి చెందిన ముర్తాల మహమ్మద్ అంతర్జాతీయ బిజినెస్ వీసా తీసుకొని ముంబై నగరానికి చేరుకున్నాడు. నైజీరియా దేశస్థులతో కలిసి వస్త్ర వ్యాపారం ప్రారంభించాడు. కొద్దిరోజులకు తమ దేశస్తులతో కలిసి డ్రగ్స్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొన్నాడు.

మరోవైపు హైదరాబాద్ నగరానికి చెందిన గంగిరెడ్డి గారి రోహిత్ యూఎస్‌ఏలో బిబిఎ చదువుతున్నప్పుడు డ్రగ్స్‌కు బానిస అయ్యాడు. తదనంతరం అతడు ముంబై యాక్టింగ్ స్కూల్లో చేరి అజాహు జోషు అనే వ్యక్తిని కలిసి టాక్సిన్ కొనుగోలు చేసి సేవించేవాడు. ఈ క్రమంలో ముర్తాల మహమ్మద్ అనే వ్యక్తితో గంగిరెడ్డి గారి



రోనిత్‌కు 2021లో పరిచయం ఏర్పడింది. ముంబై నగరంలో అతను డ్రగ్స్ విక్రయిస్తుండగా ముర్తాల మహమ్మద్‌ను పోలీసులు పట్టుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. 2023లో బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన తర్వాత మరల డ్రగ్స్ వ్యాపారం ప్రారంభించాడు. తదనంతరం రోనిత్ ముర్తాల మహమ్మద్ లు నగరంలో డ్రగ్స్ విక్రయించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఈనెల 6న రోహిత్%ౌ% అవైజ్ అనే నకిలీ పేరుతో డాల్ఫిన్ బస్సులో టికెట్లు బుక్ చేయగా%ౌ% డ్రగ్స్ తీసుకొని ముర్తల మహమ్మద్ నగరంలోని మియాపూర్ మెట్రో స్టేషన్‌కు చేరుకున్నాడు.

విశ్వసనీయ సమాచారంతో మాటు వేసిన పోలీసులు%ౌ% ఈనెల 7న రాత్రి 11 గంటల ప్రాంతంలో అడ్డగుట్టలోని విశాల్ సొసైటీ వద్దకు చేరుకోగానే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ముర్తల మహ్మద్, గంగి రెడ్డి గారి రోనిత్ తో పాటుగా నైజీరియా నుంచి డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న అజాహు జోషులపై కేసు నమోదు చేశారు. వారి వద్ద 13 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను, 2 సెల్ ఫోన్లు, రూ .80 వేల నగదును ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై లింగంను, డిఐ రవికుమార్‌ల బృందాన్ని సీఐ రాజశేఖర్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రావులు అభినందించారు.

## 19 ఏండ్ల యువకుడికి కొత్త జీవితం.. నిమ్స్‌లో విజయవంతంగా గుండె మార్పిడి



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గుండె జబ్బుతో బాధపడుతున్న ఓ యువకుడికి నిమ్స్ వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలను రక్షించారు. హైదరాబాద్ నగరానికి చెందిన పూజారి అనిల్ కుమార్ (19) కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. నిమ్స్ దవాఖానలో చేరగా, పరీక్షించిన వైద్యులు గుండె మార్పిడి మాత్రమే పరిష్కారమని చెప్పారు. దీంతో గుండె మార్పిడికోసం జీవన్‌దాన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. కాగా, రోడ్డు ప్రమాదంలో గాయపడిన 24 ఏండ్ల యువకుడు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యాడు. అతని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఆ యువకుడి బ్లడ్ గ్రూప్ అనిల్ కుమార్ బ్లడ్ గ్రూపుతో మ్యాచ్ అయ్యింది. దీంతో గ్రీన్ చానెల్ ద్వారా గుండెను నిమ్స్ దవాఖానకు వైద్యులు తరలించారు.

కార్డియో థొరాసిక్ విభాగాధిపతి డాక్టర్ అరమరేష్ బాబు నేతృత్వంలో వైద్యుల బృందం శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా గుండెమార్పిడి చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఆనిల్ కుమార్‌కు పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించామని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప తెలిపారు. గతేడాది 62 మందికి మూత్రపిండాలు, నలుగురికి కాలేయం, ఇద్దరికి గుండె, ఒకరికి ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించామని, ఈ ఏడాది 16 మందికి మూత్రపిండాలు, ఒకరికి కాలేయం, ఒకరికి గుండె మార్పిడులు చేశామన్నారు. గత సంవత్సరం ఒక వ్యక్తి గుండె, ఊపిరితిత్తులు ఒకే సారి ట్రాన్స్ ప్లాంట్ చేశామని, దేశంలోని ప్రభుత్వ దవాఖానాల్లో ఒక్క నిమ్స్ లో మాత్రమే ఈ ఘనత సాధించామన్నారు.

## డిజిటల్ మీడియాతో మహిళలకు చాలా వరకు నష్టమే : అనిల్ రాచమల్ల.



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : డిజిటల్ మీడియా వల్ల మహిళలు, సమాజం అనేక విధాలుగా నష్టపోతుందని ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఇంటర్నెట్ నీతి డిజిటల్ వెల్ బీయింగ్ నిపుణుడు, పబ్లిక్ పాలసీ వ్యవస్థాపకులు డా. అనిల్ రాచమల్ల అన్నారు. కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్ ఆవరణలో ఇంద్రజిత్ గుప్తా హాలులో శనివారం నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ రాచమల్ల, ఏఐటియుసి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మాజీ కార్యదర్శి డా. బివి విజయలక్ష్మి, సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు డా. జె ప్రభాకర్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% డిజిటల్ మీడియా వల్ల మహిళలు, సమాజం అనేక విధాలుగా నష్టపోతుందన్నారు. నిత్యజీవితంలో అపరిచితులతో ఎలా ఉంటాము అలాగే అంతర్జాల వినియోగ సమయంలోను ఉన్నట్లయితే మరింత భద్రతగా ఉండవచ్చన్నారు. పలురకాల డిజిటల్ మోసాల గురించి వివరిస్తూ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగించుకోవాలని చెప్పారు. డిజిటల్ యుగంలో సమాజంలో మహిళలకు భద్రత సమస్యగా మారిందని, దీనిని మనం దైనందిన కార్యక్రమాల్లో వినియోగించే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లో గురించి తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాలు ఎంత తక్కువగా షేర్ చేస్తే అంత మంచిదని చెప్పారు.

అనంతరం నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్, మహిళా సంక్షేమ కేంద్రం సంయుక్తంగా సరోజినీ దేవి ఆసుపత్రి రిటైర్డ్ సర్జన్ డా. సరస్వతిని సి ఆర్ ఫౌండేషన్ ఆరోగ్య కేంద్రం డైరెక్టర్, డా. రజిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్య పట్ల కల్పన, సి ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, వృద్ధాశ్రమ వాసులు, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ సభ్యులు, మహిళ సంక్షేమ కేంద్రం విద్యార్థులు, ఉపాధ్యాయులు, భాష్యం పాఠశాల తో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకుని కుటుంబ సభ్యులకు సన్మానించిన మాజీ ఎంపిటిసి



సత్య మేవ జయతే మనూర్ నారాయణఖేడ్ మనూర్ మండలం కేంద్రంలో మాజీ ఎంపిటిసి రవీందర్ కుటుంబ సభ్యులకు మహిళా దినోత్సవం పురస్కరించుకొని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఇందులో అమ్మమ్మ తల్లి కూతురు భార్య కు మహిళ దినోత్సవం పురస్కరించుకొని సన్మానించడం కుటుంబ సభ్యులతో మహిళ దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగ ఉందని మాజీ ఎంపిటిసిల పోరం అధ్యక్షులు రవీందర్,రాజు,పేర్కొన్నారు

# ఆమెకు..సెల్యూట్..?











సత్యమేవ జయతే – జీవిత కథలు

పైకి కనిపించే మూడు సింహాలు నీతికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని ఆ నాలుగో సింహమేరా ఈ పోలీస్'.. అనే పురుషాధిక్య పోలీసింగ్‌లో తెగువ చూపుతున్న మగువలు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణకు అంతఃకరణశుద్ధితో ప్రమాణం చేసినప్పటి నుంచి ఆడబిడ్డల రక్షణకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు వీళ్లు. ఉన్న పదవికి, ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు వన్నె తెస్తున్నారు. ఆ కోవలో శిఖాగోయెల్, సౌమ్యమిశ్రా, స్వాతిలక్రా, సుమతి, చందన దీప్తి తదితరులు ముందువరుసలో నిలుస్తారు. శాంతిభద్రతలు, జైళ్లు, హెూంగార్డ్స్ అండ్ ఆర్గనైజేషన్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీసు విభాగాల్లో కీలకంగా ఉన్న మహిళా అధికారులే వీరు. తమ విధి నిర్వహణలో మహిళల రక్షణ, అభ్యున్నతి కోసం ప్రతి దశలోనూ తమవంతు సహకారం చేస్తున్నవారే..

నక్సల్ ప్రాంతాల్లో చెరగని ముద్ర..

సౌమ్య మిశ్రా..

జైళ్లశాఖ తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారు సౌమ్య మిశ్రా. వరంగల్, కరీంనగర్, విజయనగరం వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె పేరు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా గుర్తింపు పొందారు. జనజీవన స్రవంతిలో అన్నలను కలిపేందుకు తాను తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు ఆమెకు ఎనలేని కీర్తిని తీసుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎంసెట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేసినా, మానవ అక్రమ రవాణాను సమర్థంగా అడ్డుకున్నా.. స్పెషల్ డ్రైవ్‌లతో చిన్నారులను అక్రమ రవాణా నుంచి కాపాడినా.. ప్రతిదాంట్లో తనదైన ముద్ర కనబరిచారు. 1994 నుంచి నేటి వరకూ తాను పోలీసు శాఖకు అందించిన సేవలకు గుర్తింపుగా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు, మెడల్స్ అందుకున్నారు.

తన విశిష్ట సేవలకు గుర్తింపుగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి విశిష్ట సేవ పతకానికి సౌమ్యమిశ్రా ఎంపికయ్యారు. తన మొదటి పోస్టింగ్‌లన్నీ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలే అయినా విధుల్లో ఏనాడూ వెనకడుగు వేయలేదు. డ్యూటీలో కఠినంగా వ్యవహరించే సౌమ్యమిశ్రా.. ప్రేమను పంచడంలోనూ అదే విధంగా ఉండేవారు. తన హయాంలో మావోయిస్టుల లొంగుబాటుకు తీసుకున్న చర్యలు అద్భుత ఫలితాలను ఇచ్చాయి. ఎంతోమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. వారికి రక్షణ, సదుపాయాలు కల్పించడంలో ఆమె ఎన్నడూ రాజీ పడలేదు. జీవ వైవిధ్యంపై యూఎన్ కన్వెన్షన్ కోసం 194 దేశాల ప్రతినిధులు హాజరవగా.. లా అండ్ ఆర్డర్ ఐజీగా ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా రక్షణ కల్పించారు. తన హయాంలో వచ్చిన మేడారం జాతరలో 90 లక్షల మంది భక్తులు హాజరైనా రక్షణ కల్పించడంలో ఎక్కడా రాజీ పడలేదు.

షీటీమ్స్ విజయం వెనక..

స్వాతి లక్రా

తెలంగాణ పోలీసుశాఖకు మణిహారంగా, మహిళ భద్రతలో ఎలాంటి రాజీలేని పోరాటం చేస్తున్న షీటీమ్స్ రూపకల్పన వెనక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటే.. గత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా షీటీమ్స్‌కు విస్తృత ప్రచారం కల్పించి.. పోకిరీల తాటతీసి, వారిలో భయాన్ని కల్పించడంలో స్వాతిలక్రా పాత్ర మరువలేనిది. క్షేత్రస్థాయికి షీటీమ్స్‌ను తీసుకెళ్లి, అన్ని వేదికల ద్వారా మహిళల భద్రతపై ప్రచారం కల్పించి, మహిళల్లో ధైర్యం నింపడంలో ఆమె నిరంతరం కృషి చేశారు. ప్రస్తుతం ఆర్గనైజేషన్స్ అండ్ హెూంగార్డ్స్ అడిషనల్ డీజీగా ఉన్న స్వాతి లక్రా.. 1995 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్. మహిళల భద్రతకు అదనపు డీజీపీగా ఆమె పనిచేసిన కాలంలో, బహిరంగ ప్రదేశాల్లో, ఆన్‌లైన్‌లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి పనిచేసే షీ బృందాలను పరుగులు పెట్టించారు. అప్పటి నుంచి బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు గణనీయంగా తగ్గాయి.

గత ప్రభుత్వానికి మంచిపేరూ వచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని.. నాటి ప్రభుత్వ ఆలోచన మేరకు తీవ్రమైన లైంగిక నేరాలకు గురైన మహిళలు, పిల్లలకు సమగ్ర సహాయ కేంద్రంగా తీర్చిదిద్దారు. నాడు భారత సుప్రీంకోర్టు కూడా భరోసా కేంద్రం పనిని గుర్తించింది. హైదరాబాద్‌లోని భరోసా కేంద్రాన్ని దేశంలోని ఇతర వన్ స్టాప్ కేంద్రాలకు నమూనాగా ఉపయోగించవచ్చని పేర్కొంది. తన ఐపీఎస్ ప్రయాణంలో ఎన్నో మెడల్స్, పురస్కారాలను అందుకున్నారు. 2020లో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఆదర్శప్రాయమైన పోలీసింగ్ చొరవకు లీడర్‌షిప్ అవార్డు, 2021లో రాష్ట్రపతి పోలీస్ మెడల్, 2024లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నుంచి అతి ఉత్కృష్ట సేవా పతక్‌ను పొందారు.

డార్క్‌వెబ్‌లో ఓ ట్రాఫికర్‌గా మారి..

ఐజీ సుమతి

దుష్ట శిక్షణ కోసం ఒక్కోసారి పోలీసులే దొంగల అవతారం ఎత్తాల్సి రావొచ్చు. అట్లాంటి ఆసక్తికరమైన విషయం తాను ఉమెన్‌సేఫ్టీ వింగ్‌లో పనిస్తున్నప్పుడు జరిగిందని ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగం ఐజీగా విధులు నిర్వర్తిస్తున్న 'లేడీ సింగం' బి.సుమతి తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్, పోర్న్ వీడియోల అప్‌లోడింగ్, చైల్డ్‌పోర్న్ లాంటివి అప్పట్లో డార్క్‌వెబ్ ద్వారా జోరుగా సాగేవి. ఈ క్రమంలో తన టీమ్‌ను ట్రాఫికర్స్‌గా మార్చి డార్క్‌వెబ్‌కు పరిచయం చేశారు సుమతి. అలా ఎరను సిద్ధం చేసి.. అతిపెద్ద తిమింగలాలను పట్టుకునేవారు. 'ఆపరేషన్ డార్క్‌వెబ్' పేరుతో తెలంగాణ నుంచి ఎవడైతే పోర్న్ వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నాడో.. వాటి అడ్రస్‌లు తెలుసుకొని మరీ వెళ్లి అరెస్టు చేశారు. ఇలా ఓ ఐదారు నెలల కష్టం తర్వాత.. క్రమంగా డార్క్‌వెబ్ వేదికగా.. తెలంగాణ నుంచి హ్యూమన్ ట్రాఫికింగ్, పోర్న్ వీడియోలు విక్రయించే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. అలా ఆడబిడ్డల సంరక్షణకు తాను రచించిన ఆ పథకం నేటికీ విజయవంతంగా కొనసాగుతుండటం, సత్ఫలితాలను ఇవ్వడం ఆనందాన్ని ఇస్తున్నదని సుమతి చెబుతున్నారు. ఇంటెలిజెన్స్ ఐజీగా తాను నిర్వర్తిస్తున్న పాత్ర చాలా గొప్పదని అంటారామె. మరోవైపు తల్లిగా తన ఇద్దరి బిడ్డలను ఉన్నత మార్గంవైపు తీర్చిదిద్దుతున్నారు.

ఆడబిడ్డలను అర్థం చేసుకోవాలి..

ప్రపంచాన్ని ముందుకు నడిపించగల శక్తిసామర్థ్యాలు నేటి మహిళల్లో ఉన్నాయి. అట్లాంటి మహిళకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడం మనందరి బాధ్యత. ఓ మహిళ ఇంట్లో ఉన్నా.. జిల్లా పరిధి దాటినా, దేశం దాటి విదేశాల్లో ఉన్నా కూడా తాను స్వేచ్ఛగా పనిచేసుకునే వాతావరణం ఉందో లేదో కూడా తెలుసుకోవాలి. మంచిచెడుల పరిస్థితులను అర్థం చేసుకునే సామర్థ్యం వారిలో ఉండాలి. ఆడబిడ్డలు ఉన్నతస్థానాలకు ఎదుగుతుంటే.. వారి లక్ష్యాలను తలిదండ్రులు అర్థం చేసుకోవాలి. అవసరమైన సహాయసహకారాలు అందించాలి.

శిఖరమంత పనితనం..

డీజీ శిఖాగోయెల్

డీజీ శిఖాగోయెల్.. తన పనితనమేంటో ఆమె దగ్గర ఉన్న డిపార్ట్‌మెంట్లను చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉన్నా.. మొదటి ప్రాధాన్యం మహిళల భద్రతే! మహిళ భద్రంగా ఉన్నచోట.. రక్షణ వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నదని అర్థం. రక్షణ వ్యవస్థ పక్కాగా పనిచేస్తే.. పెట్టుబడులకు, ఆర్థికాభివృద్ధికి తిరుగే ఉండదు. అంతటి అంతర్గతమైన సూత్రాన్ని తన భుజస్కంధాలపై వేసుకొన్నారు శిఖాగోయెల్. తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు డీజీగా సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందిని పరుగులు పెట్టించి మరీ.. ప్రజలకు కొండంత నమ్మకాన్ని ఇస్తున్నారు. ఒక్క ఉమెన్ సేఫ్టీ వింగ్‌లోనే షీటీమ్స్, భరోసా, గృహహింస నిరోధక వ్యవస్థ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, ట్రాన్స్, ఎన్‌ఆర్‌ఐ, సాహస్, టీ–సేఫ్ వంటి పలు విభాగాలున్నాయి. ఇవన్నీ మహిళల రక్షణకు, మానవ అక్రమ రవాణా నియంత్రణకు అత్యంత కీలకం. అంతటి క్లిష్టమైన శాఖను సులువుగా నడిపిస్తూనే.. మరింత సంక్లిష్టమైన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను సైతం సునాయాసంగా నిర్వహిస్తున్నారు శిఖాగోయెల్.

క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)లోనే ఒకప్పుడు పలు విభాగాలుగా ఉన్న ఉమెన్ సేఫ్టీవింగ్, ఫోరెన్సిక్‌సైన్స్‌లు ఇప్పుడు ప్రత్యేక విభాగాలుగా మారిపోయాయి. వాటికి కూడా తనే డీజీ. అంతటి పదవిని సైతం సునాయాసంగా డీల్ చేయడంలో, ఆయా విభాగాల అధిపతులకు లక్ష్యాలను నిర్దేశించడంలో తన నేర్పరితనం, నాయకత్వం అనన్యసామాన్యం. ఇక అన్నింటికంటే ముఖ్యమైన విభాగం సైబర్ క్రైమ్స్. ఒక్క చుక్క రక్తం చిందకుండా.. లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు సైబర్ నేరగాళ్లు. అటువంటి ఆన్‌లైన్ దోపిడీ దొంగలకు మూకుతాడు వేస్తూ.. వందల కోట్ల ప్రజల సొమ్మును కాపాడి, ఆ డబ్బును బాధితులకు తిరిగి చెల్లించడంలో శిఖాగోయెల్ అండ్ టీమ్ క్రియాశీలంగా వ్యవహరిస్తున్నది. అన్నింటికీ మించి తను కూడా ఓ మాతృమూర్తి. కుటుంబ బాధ్యతతో పాటు.. వారి వ్యక్తిగత బాధ్యత, వృత్తిపరమైన బాగోగులు తనే దగ్గరుండి చూసుకుంటారు.

సాయం కోరడానికి వెనకాడవద్దు..

మహిళలు సమర్థులు. వారి భద్రత ఒక ప్రత్యేక హక్కు. మేము మీకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం. మీరు కూడా స్ఫూహతో, ఐక్యంగా ఉండాలని కోరుతున్నాను. మొదట మీ హకులను తెలుసుకోండి. మిమ్మల్ని రక్షించే చట్టాలను అర్థం చేసుకోండి. సహాయం అడగడానికి ఎప్పుడూ వెనుకాడకండి. హింస, వివక్ష, వేధింపులు%ా% సమస్య ఏదైనా సరే అవసరమైన సాయం తీసుకోండి. సైబర్ నేరాలపట్ల, ఆన్‌లైన్ వేదికగా జరిగే ఆకృత్యాలపట్ల అవగాహనతో ఉండండి. ఆపద ఎదురైతే ఏ క్షణమైనా డయల్ 100 మర్చిపోవద్దు.

ఆ యాసిడ్ ఘటన కలచివేసింది..

చందనా దీప్తి..

దశాబ్దం క్రితం వరంగల్ జిల్లాలో జరిగిన 'యాసిడ్ దాడి' ఘటనను ఎవ్వరూ అంత సులువుగా మర్చిపోలేరు. సరిగ్గా ఆ ఘటనతో స్ఫూర్తిపొందిన వారిలో ఐపీఎస్ చందనా దీప్తి ఒకరు. ఐఐటీ సాధించాలనే తన ఆశయాన్ని వదులుకొని.. ఐపీఎస్ అవ్వాలనే పట్టుదలతో చదివారు. 2012లో ఐపీఎస్ సాధించిన ఈ తెలుగమ్మాయి.. విధి నిర్వహణ కొంచెం భిన్న శైలిలో ఉంటుంది. సర్వీసులో అడుగుపెట్టి పదేళ్లు కావొస్తున్నా అదే క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తున్నారు. మహిళలపై దాడులు తగ్గాలంటే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తీసుకునే చర్యలతో పాటు పురుషుల్లోనూ పరివర్తన రావాలనేది దీప్తి భావన. అందుకు తగ్గట్టుగానే ఐపీఎస్ అధికారిణిగా తన పరిధిలో మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తాను పనిచేసిన ప్రతిచోటా ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అప్పుడు పోలీస్‌స్టేషన్లలో మహిళ కానిస్టేబుళ్లంటే అంతగా గౌరవం ఉండేది కాదు. అలాంటి చర్యలను ఓసారి కండ్లారా చూసిన దీప్తి చందనా.. ముందు తన ఇంటినే చక్కదిద్దుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. పోలీస్‌శాఖలో పనిచేసే మహిళా కానిస్టేబుళ్లను అధికారులు, ఇతర సిబ్బంది గౌరవించేలా ప్రణాళికలు రచించారు.

తన పనితనం గురించి తెలుసుకున్న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఒక అమ్మాయి బాధ్యతను చందనకు అప్పగించారు. ఆ తర్వాత ఆమె బాధ్యతను తనే తీసుకున్న దీప్తి ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ఓ జిల్లాకు పోలీస్ బాస్ అయినప్పటికీ.. గల్లీల్లో సైకిల్ వేసుకుని తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారంటే ఆమె ప్రజాపాలనకు ఎంత చేరువ అయ్యారో అర్థం చేసుకోవచ్చు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారిని ప్రేమగా పలకరించి వారి కష్టాలు తెలుసుకొని, ఆ సమస్యల పరిష్కారంలో అంతే శ్రద్ధ చూపారు. 'మహిళలపై దాడులు అరికట్టాలంటే ముందు పురుషుల్లో మార్పు రావాలి. మహిళలు తమ ఆత్మరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఎవరైనా వేధిస్తున్నారంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలి. ఇలాంటి అధికారులకు సమాజం కాస్త తోడుగా నిలబడితే చాలు..' అని ప్రస్తుతం రైల్వేస్ ఎస్పీగా ఉన్న చందనా దీప్తి చెబుతున్నారు. నిరాడంబరంగా ఉండడం ఆమె ప్రత్యేకత.

## ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయింది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. "ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదు. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్



విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా" అని సీఎం అన్నారు...

## రెండు గంటల్లో ఆరు సార్లు కరెంట్ కట్.. సీఎం రేవంత్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్.




సత్యమేవ జయతే – హైదరాబాద్. హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమల వారితో పాటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు–ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.


ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉండిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

## మహిళల భాగస్వామ్యంతోనే తెలంగాణ ప్రగతి: కేసీఆర్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. కుటుంబ వ్యవస్థను ముందుకు నడపడంలో మహిళల త్యాగం మహెూన్నతమైనదన్నారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు.

## ఎగువ నుంచి నిలిచిన నీటి ప్రవాహం.. డెడ్ స్టోరేజీకి ఆర్డీఎస్



సత్యమేవ జయతే – కర్ణాటక అయిజ, జనవరి 8 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట డెడ్ స్టోరేజీకి చేరుకున్నది. ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఆర్డీఎస్ ఆనకట్ట అడుగంటింది. దీంతో శనివారం ఆర్డీఎస్ ప్రధానకాల్వకు చుక్కనీరు చేరలేదు. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్, కేసీ కెనాల్ జాయింట్ ఇండెంట్ నీటిని ఈ నెల 5న కర్ణాటకలోని ఎల్ఎల్సీ గుండ్లకేరీ ఎస్కేప్ల 4 వేల క్యూసెక్కులను విడుదల చేస్తుండగా, ఆదివారం ఉదయం ఆనకట్టకు చేరుకునే అవకాశం ఉందని ఆర్డీఎస్ ఈఈ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆనకట్టకు నీళ్లు చేరగానే ప్రధానకాల్వకు నీటిని విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు సకాలంలో నీళ్లు చేరకపోతే ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆనకట్టకు నీళ్లు చేరగానే పంటలకు విడుదల చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

టీబీ డ్యాంలో క్రమేపీ తగ్గుతున్న నీటి నిల్వలు..

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వలు క్రమేపీ తగ్గుతున్నాయి. కర్ణాటక, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలకు డ్యాం ద్వారా నీటిని చేస్తుండటంతో నీటి మట్టం తగ్గుతోంది. వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు 20 టీఎంసీలను నిల్వ చేసే అవకాశం ఉందని టీబీ బోర్డు అధికారులు చెబుతున్నారు. మరో నాలుగైదు టీఎంసీల వరకు డ్యాం నుంచి విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. శనివారం అవుట్లో 10,051 క్యూసెక్కులు ఉంది. 105,788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 27.345 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గాను, ప్రస్తుతం 160413 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి సభలో పాల్గొన్న సీఎం రేవంత్



సత్యమేవ జయతే/ హైదరాబాద్ఇందిరా మహిళా శక్తి పాలసీని ఆవిష్కరించిన సీఎం
గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టింది–సీఎంచంద్రగ్రహణం వీడటంతో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారుకెసిఆర్, కాంగ్రెస్ పాలనకు తేడాను మహిళలు గమనిస్తున్నారుకేసీఆర్ మొదటి టర్మ్‌లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరుమహిళాసంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీపడేలా చేస్తాంసోలార్ఉత్పత్తిలో అదానీ,అంబానీలతో పోటీపడేలా చేస్తాంప్రతి జిల్లాలో ఇందిరాశక్తి భవనాలు నిర్మిస్తాం–సీఎంటన్నెల్ కూలితే %దీ=ా% పైశాచిక ఆనందం పొందుతోందివారి పైశాచిక ఆనందం కోసం నన్ను తిడుతున్నారు(లోకల్ టైమ్స్ న్యూస్ ప్రజలకు కష్టం వస్తే ఆదుకోవడానికి ప్రయత్నించాలిపైశాచిక ఆనందం పొందేవారు బాగుపడరు–రేవంత్.

# బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి: శనివారం రోజు రంగా రెడ్డి జిల్లా, బాలాపూర్ స్వేరో సర్కిల్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా డా.బి.ఆర్.అంభేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ టీమ్ మాధురి థక్సండే, విక్రాంత్ థక్సండే దంపతులు పాల్గొన్నారు. మొదటగా భారత దేశ మహిళ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే, త్యాగ మూర్తి రమాబాయి అంబేద్కర్ గార్ల ఫోటోలకు పూలదండలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్ని రకాలుగా ఎదిగి పురుషులతో సమానంగా సొసైటీ లో గౌరవింప బడాలని అన్నారు. అలాగే కమాండర్ ఎర్ర విక్రమ్ విద్యార్థులను, విద్యార్థుల తల్లులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంకా కమాండర్స్ క్యారగారి మౌనిక, వారగంటి రవి, మైలారం జగన్, మహిళలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. డా.బి.ఆర్.అంభేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ టీమ్ మాధురి థక్సండే గారు కమాండర్ మౌనిక కు కాలేజి బ్యాగును బహుమతిగా ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థులకు స్నాక్స్ అందిచారు. చివరగా మహిళలు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఆనందంగా మహిళా దినోత్సవం జరుపుకున్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నా సవాల్...



అయ్యా రేవంత్ రెడ్డి గారు ఈరోజు మీరు సభ పెట్టి అనేక మాటలు చెప్పారు మీరు చెప్పిన మాటలలో నేను ఒకటి మీకు గుర్తు చేస్తున్నా

. మీరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని 2023 ఎలక్షన్లలో మహిళలకు అనేక హామీలు ఇప్పించారు

...... మీరు ఇచ్చిన దొంగ హామీలు

రేవంత్ రెడ్డి మీ మాటలు నమ్మక ఢిల్లీకి వెళ్లి కొంతమందిని పిలిపించి వారితో చెప్పించారు వాళ్ళ మాటలు నమ్మి తెలంగాణలోని మీకు నమ్మి ఓటేశారు

చకెసిఆర్ బాపు చమహిళల కోసం చేసిన చసేవలు 💪

2. 🔥🔥 చెప్తా వినండి కెసిఆర్ గారు మహిళల భద్రత కోసం మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చారు ఇవి వినండి చూడండి

3. 🔥🔥 ఇంటర్మీడియట్ చదువుతున్న నా అక్క చెల్లెలకు స్కూటీలు ఇస్తానని హామీ ఇచ్చావు ఇంతవరకు స్కూటీ ముచ్చట దాదాపు 14 నెల నుండి మీయొక్క క్యాబినెట్లో గాని ఏ ఒక్క మీటింగ్లో గాని లేదు

4. 🔥🔥అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేస్తారు చెప్పిన అయితే కోటి మందిని వదిలేయ్ కనీసం ఒక వెయ్యి మందిని కూడా కోటీశ్వరాలని చేయలేదు అంతేకాకుండా నా అక్క చెల్లెల్ని హైడ్రా అని పెట్టి రోడ్డు మీద పడేసి వాళ్ళ జీవితాల నాగం చేశావు వాళ్ళు మాట్లాడిన మాటలు విన్నావు కదా

5. 🔥🔥కెసిఆర్ గారు గతంలో పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో 2014 నుండి 2023 వరకు కళ్యాణ లక్ష్మి పథకం పెట్టి నా అక్కాచెల్లెలని ఆదుకున్నాడు

6. 🔥🔥షాదీ ముబారక్ అని పెట్టి నా ముస్లిం సోదరి మనలని ఆదుకున్నాడు

7 🔥🔥. తెలంగాణ రాష్ట్రంలో నా ఆడబిడ్డలకు కెసిఆర్ కిట్టు ద్వారా 12 వేల రూపాయలు ఇచ్చినాడు

8. తెలంగాణ రాష్ట్రంలో 200 రూపాయలు నప్పించని కేసీఆర్ గారి రాంగనే 2000 రూపాయలు చేసినాడు

9. 🔥🔥తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి వారికి భద్రత కల్పించారు

10 🔥🔥. తెలంగాణలో నా ఆడబిడ్డల కోసం షీ టీంలు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు

.... 🙏🙏చరేవంత్ రెడ్డి గారు మహిళలకు ఇచ్చిన హామీలు చేసిన దొంగ హామీలు వినండి 🙏🙏🙏

1.చఅయ్యా రేవంత్ రెడ్డి గారు మహిళలకు కేసీఆర్ కిట్టు మళ్లీ మొదలుపెట్టండి

2.

చకళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇంతవరకు ఇవ్వలేదు

3.చ2500 ప్రతి నెల మీరు ఇస్తానన్నది ఇవ్వలేదు కోటి మంది మహిళలకు


4. చతెలంగాణలో మీరు 2000 పెన్షన్ ని 4000 పింఛన్ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నా అమ్మమ్మలకు నానమ్మలకు 4000 రూపాయలు పింఛన్ వచ్చేది అది ఇవ్వలేదు

5. చమీరు రైస్ మిల్లులు గోదాములు తర్వాత కట్టించండి కానీ మీరు కనీసం మహిళలకు ప్రతినెల ఇస్తానన్న 2500 రూపాయలు కేసీఆర్ గారి కిట్టు తులం బంగారం కల్యాణ లక్ష్మి ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో చాలా సంతోషంగా ఉంటారు మీరు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా దొంగ హామీలు మళ్ళీ ఇచ్చి రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఓట్లు దండుకోవాలని మళ్లి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఊర్లలో మీ మాటలు ఎవరు నమ్మరు రేవంత్ రెడ్డి గారు దయచేసి మళ్లీ అడుగుతున్నాం

🔥🔥🔥మా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆలేడీ మీకు పదివేల పోస్ట్ కార్డులు ప్రజా భవన్ లో ఇచ్చారు వాటి మీద ఒకసారి మీరు పరిశీలించండి లేకుంటే ఉద్యమం ఉధృతం అవుతుంది అని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము జై తెలంగాణ జై కేసీఆర్ బాపు జై కవితక్క జై బిసి జై పులే

మహిళా దినోత్సవం రోజు మహిళలు మోసం చేసిన రేవంత్ రెడ్డి

# అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



సత్యమేవ జయతే - జీవిత కథలు మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం.

గువ్వలా ఎగరాలనీ%ౌ% నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా%ౌ% ఆ రెక్కలు!

ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం%ౌ% మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.

సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

మార్పునకు సిద్ధంగా%ౌ

%ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాముల కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం%ౌ% రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

గాసిప్ ఓ నెగెటివ్%ౌ

%గాసిపింగ్ అన్నది ఓ నెగెటివ్ వైబ్రేషన్ అంటాడు 'గుడ్ వైబ్స్' పుస్తక రచయిత వెక్స్ కింగ్. ఒక మనిషిని చూస్తే లేదా వాళ్ల చుట్టుపక్కల ఉంటే ఎలాంటి అనుభూతి కలుగుతుంది అనేదే వైబ్ అన్నమాట. అక్కడ మంచి వైబ్ ఉంది బ్రో%ౌ% అని కొన్ని ప్రదేశాల గురించి చెప్పినా అదే అర్థం. మనం తినే ఆహారానికీ, మన ఆలోచనలకూ కూడా ఈ వైబ్ ఉంటుందంటాడు రచయిత. అందులో, గాసిప్.. అంటే ఒకరి గురించి లేనిపోనివి మాట్లాడుతూ ఉండటం, ప్రచారం చేయడంలాంటివి బ్యాడ్ వైబ్ లేదా నెగెటివ్ వైబ్ కిందికి వస్తుందంటాడు. నిజంగానే కూడా గాసిపింగ్ చేయడం అన్నది అస్సలు మంచి విషయం కాదు. వ్యక్తుల పరోక్షంలో వారి గురించి మాట్లాడటం ఆఫీసుల్లో ఒక్కొక్కసారి మనకు ఇబ్బందుల్నీ తెచ్చిపెట్టే అవకాశం ఉంది. నలుగురిలో మెదిలేటప్పుడు హుందాగా మన పని మనం చేసుకుపోవడమే తప్ప ఇలాంటి ప్రచారాల్లో తలదూర్చకపోవడమే మంచిది. ఒకవేళ అలాంటి సందర్భం ఎదురైనా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. మన పై అధికారి లేదా సహచరులు మనల్ని ఇబ్బంది పెట్టేలా మాట్లాడితే నేరుగా వారితోనే దాన్ని చర్చించండి. అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో కనుక్కొనే ప్రయత్నం చేయండి. మీ అభిప్రాయమూ చెప్పండి. అలా కాకుండా మీ ఫీలింగ్స్ ఇతరులతో పంచుకుంటే అది వక్రమార్గంలో వారికి చేరి, అపార్థం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది.

# జాతీయ లోక్ అదాలత్

సత్యమేవ జయతే -సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర తెలిపారు.




రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసుల వివరాలు క్రింద ఉన్నాయి

1.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 13715
2.సివిల్ కేసులు -12
3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 32 ,%=o. /-17697000/-
%4.ప్రీ లిటిగేషన్ కేసులు - 10
5.బ్యాంకు రికవరీ కేసులు - 254 ,%=o./- 17691867/-
%6.సైబర్ క్రైమ్ కేసులు -102, %=o. 730470/-
%7.భూసేకరణ కేసులు - 1 ,%=o. /- 6244347/-
%8.విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు - 181 ,%=o. 525000 /-
%మొత్తం కేసులు - 14307

1. జి భవాని చంద్ర జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సంగారెడ్డి

2. కే జయంతి ,జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి

3. శ్రీమతి జి సునీత రవీంద్ర రెడ్డి ,జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి సంగారెడ్డి

4. డా.పి.పి.కృష్ణార్జున్ రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, సంగారెడ్డి

5. రాధాకృష్ణ చౌహాన్ ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి

6. బి రమేష్ జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

7. .ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి

8. విష్ణువర్ధన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు

9. ప్రభు ధాన్యం ,గవర్నమెంట్ లీడర్ సంగారెడ్డి

10. సత్యనారాయణ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంగారెడ్డి

11. పద్మజా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి, సంగారెడ్డి.

కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు,పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 14 వ తేదీ మనకు హెూలీ.. వరుసగా మూడు రోజులు సెలవులు..!!





సత్యమేవ జయతే -తెలంగాణహెూలీ అంటే రంగుల పండుగ ఈ ఏడాది ఈ పండుగను ఎప్పుడు జరుపుకోవాలో అన్న విషయాన్ని పండితులు తేల్చేశారు. మార్చి 14 శుక్రవారం రంగుల పండుగను ( హెూలీ ) జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు.ఇక ఆతరువాత మరో రెండు రోజులు కూడా సెలవులు రావడంతో జనాలు హెూలీ సంబరాలను గ్రాండ్ గా చేసుకునేందుకు సిద్దమవుతున్నారు.

దేశ వ్యాప్తంగా రంగుల పండుగ జనాలు రడీ అవుతున్నారు. రంగుల పండుగ అంటే అదేనండి హెూలీ. ఈ ఏడాది ( 2025) హెూలీ పండుగ మార్చి 14 వ తేది శుక్రవారం జరుపుకోవాలని పండితు సూచిస్తున్నారు. రంగు రంగుల పండుగను జరుపుకుంటున్నారు. ఇక హెూలీ పండుగ తరువాత జనాలు ఫుల్ కుషీగా ఉండేందుకు కూడా సిద్దమవుతున్నారు. ఎందుకంటే హెూలీ తరువాత వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చాయి. హెూలీ పండుగ శుక్రవారం కాగా.. శనివారం.. ఆదివారం సెలవులు రావడంతో ఈ ఏడాది బారీగా సంబరాలు చేసుకునేందుకు సిద్దమవుతున్నారు.హెూలీ పండుగకు దేశంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగను కులమతాలకు అతీతంగా దేశంలోని ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. కానీ హెూలీ పండుగ విషయంలో ప్రజల్లో అనుమానం నెలకొంది. హెూలీ పండుగను ఎప్పుడు జరుపుకోవాలని చాలా మందిలో సందేహం కలుగుతోంది. ప్రతి సంవత్సరం చైత్ర మాసంలోని కృష్ణ పక్ష ప్రతిపాద తిథి నాడు హెూలీ పండుగను జరుపుకుంటారు. ఈ సారి హెూలీ పండుగ మార్చి 14, శుక్రవారం నాడు జరుపుకుంటారు. హెూలీకి ఒక రోజు ముందు హెూలికను దహనం చేసే సంప్రదాయం ఉంది. ఈ ఏడాది హెూలీ తరువాత మరో రెండు రోజులు సెలవులు వచ్చాయి.

సత్యమేవ జయతే



## " 8 వ సారి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నా " ఉపాధ్యాయుడు సీత జైపాల్ " కు ధన్యవాదలు




సత్యమేవ జయతే -సంగారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహిళాకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్త దానం" చేసి మానవత్వం చాటుకున్నారు ఉపాధ్యాయుడు సీత జైపాల్ "సంగారెడ్డి పట్టణానికి చెందిన వ్యాపారి అఫ్రోజ్.. చౌటాకూర్ మండాలనీకి చెందిన మహిళా అనారోగ్యంతో సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.ఆమె కు చికిత్స చేసిన వైద్యుడు రోగి కి రక్తం తక్కువ ఉన్నందున రక్తం ఎక్కించాలి అన్నారు.. కుటుంబ సభ్యులు వెంటనే సంగారెడ్డి బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ ను సంప్రదించారు.. ఆయన వెంటనే కోహిర్ మండలం గురుజ్జు వాడ లో సోషల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సీత జైపాల్ కు ఫోన్ చేసి రక్త దానం చేయాలని విజ్ఞప్తి చేసారు .సీత జైపాల్ వెంటనే తాను రక్త దానం చేస్తాను అని సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కు వచ్చి రక్త దానం చేశారు..ఈ సందర్బంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ బీపీ, షుగర్, అనారోగ్య సమస్యలు లేని వారు 18 సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వరకు ఎవ్వరైనా రక్త దానం చేయడానికి అర్హులు అని అన్నారు..అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి రక్త దానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు . రక్త దాత సీత జైపాల్ మాట్లాడుతూ చాలా మంది రక్త దానం చేస్తే ఎక్కడ బలహీన పడుతాము అని అనుకుంటారు కానీ ఆరోగ్యంగా ఉన్నా ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒక్కసారి రక్త దానం చేస్తే మరింత ఆరోగ్యం ఉంటారు అన్నారు.రక్త దానం చేసి ప్రాణ దాతగా నిలిచినా జైపాల్ ను కుటుంబ సభ్యులు జహంగీర్, సలీం కృతజ్ఞతలు తెలిపారు ...ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజు, బ్లడ్ డోనార్స్ క్లబ్ సభ్యుడు చింతల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## సమస్యలతో సతమతం అవుతున్న రామచంద్ర రెడ్డి కాలనీ వాసులు

### -రామచంద్ర రెడ్డి కాలనీలో పర్యటించిన సిపిఎం పార్టీ బృందం.



సత్యమేవ జయతే -సంగారెడ్డిమురికి కాలువలు,అండర్ డ్రైనేజ్ ,సమస్యలను పరిష్కరించాలి.6 నెలలవుతున్న బోర్ రిపేరింగ్ చేయలేని పరిస్థితిరామచంద్ర రెడ్డి కాలనీలో పర్యటించిన సిపిఎం పార్టీ బృందం.ిసిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు

సంగారెడ్డి పట్టణంలో రామచంద్రారెడ్డి కాలనీలో సమస్యలు పరిష్కారం చేయాలని కాలనీ వాసులు సమస్యలతో సతమతం అవుతున్నారని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి,జయరాజు అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం పర్యటన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారులి

ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి కాలనీవాసులు,పద్మమ్మ సుజాత, రజిత,సునీత మానెమ్మ,రాజేష్ తదితరులు పాల్గొన్నారులి... %ళి7:08 ఖఎ, 09/03/2025ఠ ం91 93981 91920: జుఅం

## ముంచుకొస్తున్న గడువు.. తేలని అభ్యర్థులు

**రేపటితో ముగియనున్న ఎంఎల్ఏ కోటా ఎంఎల్సి ఎన్నికల నామినేషన్ గడువు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయని ప్రధాన పార్టీలు ఏ క్షణాన్నయినా నలుగురు అభ్యర్థులను ప్రకటించే అవకాశం**

**ఎంఎల్సి బరిలో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎంఎల్ఏ కోటా ఎంఎల్సి ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు సోమవారం(మార్చి 10)తో ముగియనున్నది. ఇప్పటివరకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ కోటా ఎంఎల్సి అభ్యర్థులను ఖరారు చేయలేదు. తాజా రాజకీయ పరిణామాలు, ఎంఎల్ఏల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానం ప్రతిపక్ష బిఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. కాగా, నామినేషన్ దాఖలు గడువు సమీపిస్తున్న నేపథ్యం లో కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పలువురు అభ్యర్థుల ఖరారు చేసినట్లు తెలుస్తోంది. నాలుగు ఎంఎల్సి స్థానాలు దక్కే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కెసి వేణుగోపాల్,

మీనాక్షి నటరాజన్ తదితరులతో సిఎం ఆదివారం ఉదయం ఫోన్‌లో సంప్రదింపులు జరిపిన తరువా త ఏ క్షణాన్నయినా అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. ఎంఎల్ఏ కోటా ఎంఎల్సి ఎన్నికలలో బిఆర్ఎస్ తరపున ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. బిఆర్ఎస్‌కు ఉన్న సంఖ్యాబలం ప్రకారం ఒక ఎంఎల్సి సీటు వస్తుంది. కానీ రెండో అభ్యర్థిని నిలబెట్టాలం టే పార్టీని వీడి వెళ్లిన ఎంఎల్ఏలు కూడా బి ఆర్ఎస్ రెండో అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుంది. అయితే ఒక అభ్యర్థి ఇప్పటికే పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు సమాచారం. రెండో అభ్యర్థిపైనా అధినేత కెసిఆర్ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఇద్దరు అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నట్లు సమాచారం.

బిఆర్ఎస్ పార్టీ మొత్తం 39 సీట్లు గెలుచుకుంది. ఆ తర్వాత కంటోన్మెంట్ బై ఎలక్షన్స్ వల్ల అక్కడ సీటును కోల్పోయింది. మిగిలిన 38 మందిలో పదిమంది ఎంఎల్ఏలు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం గులాబీ పార్టీకి 28 మంది ఎంఎల్ఏలు ఉన్నారు. పార్టీని వీడిన వారందరూ అధికార పార్టీకి మద్దతు ఇస్తారా..? లేక తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మళ్లీ సొంత పార్టీకి అండగా నిలుస్తారా..? అన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రాథమికంగా ఒక ఎంఎల్సి స్థానంలో మాత్రం సత్యవతి రాథోడ్‌కు మళ్లీ అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. బిసి వాదంపై చర్చోపచర్చలు నడుస్తున్న నేపథ్యంలో దాసోజు శ్రవణ్ లేదా సీనియర్ జర్నలిస్టు టంకశాల అశోక్‌లలో ఒకరికి అవకాశం దక్కవచ్చన్న ప్రచారం జరుగుతోంది.

మార్చి 29 నాటికి ముగియనున్న ఎంఎల్సిల పదవీకాలం రాష్ట్రంలో మార్చి 29 నాటికి ఐదుగురి ఎంఎల్సిల పదవీకాలం ముగియనుంది. పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలకు ఈనెల 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుదని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## 'కప్పు' కొట్టేదెవరు?

దుబాయి: అభిమానులు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. ఐసిసి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమరానికి భారత్, న్యూజిలాండ్ జట్లు సమరోత్సాహంతో సిద్ధమయ్యాయి. ఇరు జట్ల మధ్య దుబాయి వేదికగా ఆదివారం తుది పోరు జరుగనుంది. భారత్ ఒక్క మ్యాచ్ ఓడకుండానే ఫైనల్‌కు చేరింది. అంతేగాక తుది పోరుకు అర్హత సాధించే క్రమంలో న్యూజిలాండ్‌ను కూడా మట్టికరిపించింది. తాజాగా ఇరు జట్ల మధ్య మరోసారి పోరు జరుగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో న్యూజిలాండ్ ఉంది. మరోవైపు గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయానికి బదులు తీర్చుకోవాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగుతోంది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. దీంతో తుది సమరం నువ్వానేనా అన్నట్టు సాగడం ఖాయం.

ఓపెనర్లే కీలకం..

ఈ మ్యాచ్‌లో భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్మ న్ గిల్‌లు కీలకంగా మారారు. కొన్ని మ్యాచులుగా వీరిద్దరూ శు భారంభం అందించలేక పోతున్నారు. కీలకమై న ఫైనల్లో వీరు జట్టుకు మెరుగైన ఆరంభాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన రోహిత్, గిల్‌లు త మదైన శైలీలో చెలరేగితే భారత్‌కు శుభారంభం ఖాయం.

అందరి కళ్లు కోహ్లిపైనే..

మరోవైపు కిందటి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత బ్యాటింగ్‌తో భారత్‌ను గెలిపించిన సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫైనల్ పోరుకు ప్రత్యేక ఆకర్షణగా మారాడు. ఈ మ్యాచ్‌లో కూడా జట్టు అతనిపై భారీ ఆశలు పెట్టుకుంది. పాకిస్థాన్‌పై సెంచరీతో ఆకట్టుకున్న కోహ్లి ఆస్ట్రేలియాతో జరిగే సెమీస్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈసారి కూడా జట్టును ముందుండి నడిపించాలనే పట్టుదలతో ఉన్నాడు. కోహ్లి విజృంభిస్తే భారత్‌కు ఫైనల్లో భారీ స్కోరు ఖాయం. ఇక శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజాలతో భారత బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. ఈ ట్రోఫీలో వీరంతా మెరుగైన బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలుస్తున్నారు. ఫైనల్లోనూ సత్తా చాటాలనే లక్ష్యంతో ఉన్నారు. బౌలింగ్‌లో కూడా భారత్‌కు ఎదురులేదు. వరుణ్ చక్రవర్తి, షమి, హార్దిక్, అక్షర్, జడేజా తదితరులు మెరుగైన బౌలింగ్‌తో అలరిస్తున్నారు. ఫైనల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో కనిపిస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా ఉన్న భారత్ ఈ మ్యాచ్‌లో ఫెవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

తక్కువ అంచనా వేయలేం..

ఇక న్యూజిలాండ్ టీమ్‌ను తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. అత్యంత నిలకడైన ఆటకు మరో పేరుగా కివీస్‌ను చెప్పొచ్చు. తమదైన ఆటతో ఎంత పెద్ద జట్టునైనా మట్టికరిపించే సత్తా న్యూజిలాండ్‌కు ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగా ఉంది. విల్ యంగ్, కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్, డారిల్ మిఛెల్, బ్రేస్‌వెల్, సాంట్నర్ తదితరులతో కివీస్ బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. ఈ టోర్నమెంట్‌లో విలియమ్సన్, రచిన్, యంగ్‌లు ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్నారు. భారత్‌తో జరిగే ఫైనల్లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. బౌలింగ్‌లోనూ కివీస్ బలంగానే ఉంది. మ్యాట్ హెన్రీ, బ్రేస్‌వెల్, ఓరౌర్కే, సాంట్నర్ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు జట్టులో ఉన్నారు. రెండు విభాగాల్లోనూ బలంగా ఉన్న కివీస్ భారీ ఆశలతో ఫైనల్‌కు సిద్ధమైంది.

## ఎల్ఆర్ఎస్ లే అవుట్ క్రమబద్ధీకరణ పై సందేహాల నివృత్తి కోసం 8309959444 మొబైల్ ఫోన్ నెంబర్ కు కాల్ చేయండి:

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



సత్యమేవ జయతే/ అదిలాబాద్అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ (%ూ=ూ%) ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రాన్ని ) ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు సహాయం చేసే దిశగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సందేహాల నివృత్తి కి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు.

ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ లే అవుట్ క్రమబద్ధీకరణ పై ఏమైన సందేహాలు ఉంటే
కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఎర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్ : 8309959444
కృష్ణ చైతన్య, మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆన్నారు.
ఈ నెల మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు.


## ఎల్లుండే గ్రూప్-1 ఫలితాలు..!!

సత్యమేవ జయతే -తెలంగాణ11న గ్రూప్-2, 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకుల జాబితా

17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల తుది జాబితా విడుదల.
ఫలితాల షెడ్యూల్‌ను ప్రకటించిన టీజీపీఎస్సీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా సంప్రదిస్తే.
99667 00339 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి.
అభ్యర్థులకు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విజ్ఞప్తి.
హైదరాబాద్, మార్చి 8 రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న గ్రూప్స్ ఫలితాలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన చేసింది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలతో పాటు గతంలో నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్ష ఫలితాల తేదీలను శుక్రవారం ప్రకటించింది. ఆ షెడ్యూలు ప్రకారం.. గ్రూప్-1 పరీక్షలో అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను మార్చి10న ప్రకటించనున్నారు. గ్రూప్-2 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను 11వ తేదీన, గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను మార్చి 14న విడుదల చేయనున్నారు. గతంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల ఫలితాలను మార్చి 19న ప్రకటిస్తారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఉద్యోగ నియామకాలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని టీజీపీఎస్సీ విజ్ఞప్తి చేసింది. అన్ని పరీక్షలనూ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, ఎలాంటి లోటుపాట్లకూ తావు లేకుండా ఫలితాలు ప్రకటిస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన వెల్లడించారు. ప్రతిభావంతులైన ఉద్యోగులను ఏంపిక చేయడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని.. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెప్తే, అలాంటివారి మాటలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఎవరైనా ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తే.. 99667 00339నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వెంకటేశం సూచించారు.

## కిలాడి లేడీ



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో కానిస్టేబుల్ నిల్చొని ఉన్నాడు. ఒక మహిళ తన మొబైల్ పోయిందని.. కుటుంబసభ్యులతో మాట్లాడాలంటూ అతడి ఫోన్ తీసుకొని తన మొబైల్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చిందిఇంట్లో వాళ్లు స్పందించలేదని చెప్పి మాయమైంది. అదే రోజు రాత్రి కానిస్టేబుల్‌కు హాయ్ అని మెసేజ్‌తో వలపు వల విసిరింది. మూడ్రోజుల తరువాత ఫోన్ చేసి హైదరాబాద్ వస్తున్నానని చెప్పింది. అతడిని కలిసి సరదాగా మాట్లాడి తనకు అత్యవసరంగా డబ్బు కావాలని అడిగింది. ఇవ్వకపోవడంతో సమీపంలోని ఠాణాకెళ్లి కానిస్టేబుల్ వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది.. ఊహించని ఘటనతో షాక్‌కు గురైన బాధితుడు రూ.40వేలు ఇచ్చి బతుకుజీవుడా అనుకుంటూ బయటపడ్డాడు.
కొద్దిరోజుల తరువాత అదే ప్రాంతంలో హెూంగార్డును అదే మహిళ పలకరించింది. కొంతసమయం మాట్లాడి ఫోన్ నంబరు తీసుకొని వెళ్లిపోయింది. మర్నాడు ఫోన్ చేసి కలుస్తానంటూ చెప్పి తనదైన శైలిలో బెదిరించింది. అతడు దారికి రాకపోవటంతో అదే ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఈమెను గుర్తించిన పోలీసులు మందలించటంతో ఉన్నతాధికారుల వద్దకెళ్తానంటూ క్షణంలో మాయమైంది. కానిస్టేబుళ్లు, హెూంగార్డులను లక్ష్యంగా చేసుకొని ఈమె వలపు వల విసిరి మోసగిస్తోంది. కిలేడీ గురించి పోలీసులు ఆరా తీయగా విస్మయం కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

వరంగల్‌కు చెందిన ఈ మహిళ(25) డిగ్రీ చదివింది. జల్సాలకు అలవాటుపడి డబ్బు సంపాదనకు అడ్డదారి తొక్కినట్టు చెబుతున్నారు. కానిస్టేబుల్, హెూంగార్డులతో మాటలు కలిపి మాయ చేస్తుంది. పర్సు, చేతిసంచి దొంగలు కొట్టేశారని సాయం కోరుతుంది. ఒకట్రెండు రోజులు తలదాచుకునేందుకు నీడ కావాలంటూ లాడ్జి వద్దకు తీసుకెళ్తుంది. వారితో సిఫార్సు చేయించుకొని గదిలోకి వెళ్లి కొంత సమయానికి బయటకు వచ్చి తనతో అసభ్యకరంగా ప్రవర్తించారంటూ గొడవ చేస్తుంది. ఫిర్యాదు చేస్తానని బెదిరించి అందినంత వసూలు చేస్తుంది.ఇటీవల ఒక హెూంగార్డు నంబర్ తీసుకొని చాటింగ్ చేసి, తర్వాత అతడి వద్దకెళ్లి చర్లపల్లి తీసుకెళ్లమని కోరింది. తాను పనిలో ఉన్నానంటూ చెప్పటంతో రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఆ ప్రాంతం తమ పరిధిలోకి రాదని చెప్పగానే పోలీసు అధికారులకు చెబుతానంటూ కేకలు వేసుకుంటూ మాయమైనట్టు తెలిసింది. వరంగల్‌లో చాలా మందిని ఇదే తరహాలో బురిడీ కొట్టించినట్టు సమాచారం.

సత్యమేవ జయతే


# ది బెస్ట్ హెరిటేజ్ సిటీ.. బుడాపెస్ట్

**స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్ నుంచి బుడాపెస్ట్ వరకు రైలు మార్గంలో సాగిన మా ప్రయాణం.. దారిపొడవునా మంచుదుప్పటి కప్పుకొన్న యూరప్ పట్టణాలను, పల్లెలనూ దాటుకుంటూ హంగరీ రాజధానికి చేరుకుంది. ఆ వారసత్వ నగరంలో.. అడుగడుగునా అద్భుతాలే! యూరప్ మొత్తంలో అత్యంత సాంస్కృతిక వైవిధ్యం, గొప్ప చరిత్ర కలిగిన నగరం హంగరీ రాజధాని బుడాపెస్ట్. యూరప్ ఖండం నడిమధ్యన ఉన్న బుడాపెస్ట్ నిజానికి 1873లో మూడు నగరాలు (బుడా, ఓబుడా, పెస్ట్) కలిస్తే ఏర్పడింది. బుడా ఓ కొండమీద ఉంటుంది. డాన్యూబ్ నదికి ఆవల ఉన్న పెస్ట్, ఓబుడా కొంతమేర మైదాన ప్రాంతాలు. గడచిన శతాబ్దకాలంలో రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్రంగా నష్టపోయిన హంగరీ అటు నాజీయిజం నుంచి ఇటు కమ్యూనిజం మీదుగా క్యాపిటలిజం వరకూ అన్ని ఇజాలనూ చవిచూసింది. భిన్నధ్రువాల మధ్య నలిగిపోతూ కష్టనష్టాలకు లోనైంది. మేము బుడా కొండ మీదున్న హిల్టన్ హొటల్‌లో దిగాం. దాని చుట్టూ అనేక పురాతన వారసత్వ కట్టడాలు ఉన్నాయి. తొలిరోజు ఉదయాన్నే లోకల్ టూర్ కోసం క్యాబ్ బుక్ చేసుకున్నాం.**





లోకల్ గైడ్‌గా కూడా ఉపయోగపడే డ్రైవర్ కావాలని ముందే చెప్పాం. మేం వెళ్లే సరికి.. నలుపురంగు టొయోటా కారుతో ఆంద్రూ సిద్ధంగా ఉన్నాడు. ముందుగా, పక్కనే ఉన్న కొన్ని ప్రదేశాలు చూశాం.

**ప్రాచీన చర్చి**

మా హొటల్‌కు అనుకుని మత్థేయస్ చర్చి ఉన్నది. కీ.శ 1015లో హంగరీ రాజు సెయింట్ స్టీఫెన్ దీన్ని నిర్మించాడట. అనేక యుద్ధాలు, దాడులలో ధ్వంసమైపోవడంతో, 19వ శతాబ్దం చివరన పునర్నిర్మించారు. పక్కనే ఉన్న మరో చారిత్రక కట్టడం.. ఫిషర్మెన్స్ బాస్టియన్. 1700లలో నిర్మించిన ఒక కోటలోని భాగమే ఈ నిర్మాణం. బుడాపెస్ట్‌కు వెళ్లే ప్రతి టూరిస్ట్ ఈ కట్టడాన్ని తప్పక దర్శించాలి. డాన్యూబ్ నదికి సమాంతరంగా 140 మీటర్ల ప్రాకారం ఉంది. దానికి ఉన్న కిటికీల గుండా నగరం మొత్తం దర్శనమిస్తుంది. అక్కడే చాలాసేపు గడిపి, తదుపరి మజిలీకి బయలుదేరాం.



**వేడినీటి బుగ్గలు**

హంగరీకి సముద్ర తీరం లేకపోవచ్చు. కానీ ఈ దేశానికి విలువైన నీటి సంపద ఉన్నది. దేశమంతా విస్తరించి ఉన్న 1300 వేడి నీటి బుగ్గల్లో (హాట్ స్ప్రింగ్స్) 120 వరకూ ఒక్క బుడాపెస్ట్‌లోనే ఉన్నాయి. ఈ హాట్ స్ప్రింగ్స్‌లో ఔషధ గుణాలున్న ఖనిజాలు కరిగి ఉంటాయి. అందుకే, వందల ఏళ్ల క్రితమే ఇక్కడ అనేక స్నానశాలలు వెలిశాయి. బుడాపెస్ట్‌కు వచ్చే టూరిస్టులు ఆ వెచ్చని నీటిలో సేదతీరుతారు. మా క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని 1918లో నిర్మించిన గిల్లెర్ట్ థర్మల్ బాత్‌కు తీసుకువెళ్లాడు. మేం స్నానం చేయలేదు కానీ.. ఆ పరిసరాలు చూసి, ఫొటోలు తీసుకుని వచ్చేశాం.

డాన్యూబ్ నది మీద 1840లలో కట్టిన మొదటి వంతెన చెయిన్ బ్రిడ్జ్. బుడా, పెస్ట్ నగరాలను తొలిసారిగా కలిపిన వారధి ఇదే. ఈ నగరంలో ఎత్తయిన భవంతులేవీ కనపడవు. నగరంలో అత్యంత ఎత్తయిన కట్టడాలు రెండే రెండు. ఒకటి సెయింట్ స్టీఫెన్స్ బాసిలికా, మరొకటి హంగరీ పార్లమెంటు భవనం. రెండూ కూడా 96 మీటర్ల ఎత్తే ఉంటాయి. హంగరీ దేశం క్రీ.శ. 896లో ఉనికిలోకి వచ్చింది. కాబట్టే ఆ రెండు భవంతులూ 96 మీటర్లు ఉంటాయని అంటారు. మేం బుడాపెస్ట్ వెళ్లింది జనవరి నెలలో. కానీ ఈ నగరాన్ని చూడటానికి మంచి సమయం.. మే నెల నుంచి అక్టోబర్ వరకు. మిగతా నెలల్లో వాతావరణం మరీ చల్లగా ఉంటుంది. బుడాపెస్ట్ ప్రజా రవాణా వ్యవస్థ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1866లో మొదలైన ట్రామ్ సర్వీసు నేటికీ విజయవంతంగా నడుస్తున్నది. 1896లో బుడాపెస్ట్‌లో మొదలైన మెట్రో రైలు యూరప్ ఖండంలోనే అత్యంత పురాతనమైనది. ఈ మెట్రోను యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తించారు. సిటీ బస్సులకైతే కొదవే లేదు. చార్జీలూ చవకే. బుడాపెస్ట్‌లో మరో ఆకర్షణ రూయిన్ బార్లు. రెండో ప్రపంచ యుద్ధం, తర్వాతి పరిణామాల్లో బుడాపెస్ట్‌లో కొన్ని భవంతులు శిథిలం అయ్యాయి. ఆ పాడుబడ్డ భవనాలనే ప్రత్యేక థీమ్ బార్లుగా మార్చారు. ఇవి ప్రతి రాత్రీ సందర్శకులతో కిక్కిరిసిపోతాయి.

**పాదరక్షలు.. రక్తపు మరకలు**

మర్నాడు ఉదయం క్యాబ్‌లో కూర్చునేసరికి సన్నగా ముసురు మొదలైంది. మూడు అంచెల దుస్తులు ధరించినా చలి వణికిస్తూనే ఉంది. మా డ్రైవర్ చెయిన్ బ్రిడ్జి దాటి డాన్యూబ్ నది అంచున ఉన్న రోడ్డు పక్కన ఆపాడు. రెండు గొడుగులు ఇచ్చి ఇక నడవమన్నాడు. మాకేమో చలికి వేళ్లు వంకర్లు పోతున్నాయి. కొద్ది దూరం నడిచాక.. జనం గుమికూడి ఉన్నచోట ఆగమన్నాడు. అక్కడ నేల మీద చెల్లాచెదురుగా కొన్ని బూట్లు పడున్నాయి. దగ్గరికి పోయిచూస్తే కానీ నిజం బూట్లు కావని తెలియలేదు. అవి ఇనుముతో చేసిన బూట్ల బొమ్మలు. రెండో ప్రపంచ యుద్ధంలో డాన్యూబ్ నది ఒడ్డున ఊచకోతకు గురైన యూదుల స్మారకార్థం.. హంగరీకి చెందిన కాన్ తోగే అనే సినిమా దర్శకుడు గ్యులా పార్ అనే శిల్పి కలిసి సృష్టించిన 'ద షూస్ ఆన్ ద డాన్యూబ్ బ్యాంక్' అది. వందలాది యూదులను ఆ నది ఒడ్డున నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపే ముందు.. ఆ పాదరక్షల్ని ఎవరికైనా అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో అక్కడ వాటిని విడిపించిందట హంతక ముఠా. ఆ చీకటి రాత్రి నాజీల తూటాలకు నేలకొరిగిన యూదులను తలచుకుంటూ, ఆ బూట్లలో పుష్పాలుంచి భారమైన హృదయంతో **అక్కడి నుంచి కదిలాం.**




అక్కడికి కూతవేటు దూరంలోనే.. హంగేరియన్ పార్లమెంటు భవనం ఠీవిగా దర్శనమిచ్చింది. 1902లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవంతి యూరప్ ఖండంలోనే అతి పెద్ద పార్లమెంటు భవనం కూడా. భవంతి ఆవరణలో 88 మంది హంగేరియన్ పాలకులు, రాజులు, మిలిటరీ కమాండర్ల విగ్రహాలు పెట్టారు. అందులో కొన్నిటి పేర్లు చదువుతూ ముందుకు సాగాం. అక్కడినుంచి నగరంలోని ప్రధాన షాపింగ్ ప్రాంతం వాసీ స్ట్రీట్‌కు తీసుకెళ్లాడు మా క్యాబ్ డ్రైవర్. అక్కడే కొంత షాపింగ్ చేసి, మధ్యాహ్న భోజనం కూడా చేశాం.

**హీరోస్ స్కేర్**

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన నిలిచిన హంగేరియన్ పాలకులు సుమారు ఆరు లక్షల యూదులను ఊచకోత కోశారని చెప్పుకొచ్చాడు మా డ్రైవర్. యుద్ధం ముగిశాక రష్యా అధీనంలోకి వెళ్లింది హంగరీ. అప్పుడు, ఇంకోరకం హత్యాకాండ మొదలైంది. స్టాలిన్ నాయకత్వంలోని రష్యా కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు మరోరెండు లక్షల మంది హంగేరియన్ల ఉసురు తీశాయి. సుమారు నాలుగు దశాబ్దాల కమ్యూనిస్ట్ పాలన తరువాత.. 1980లో జరిగిన తిరుగుబాటు కారణంగా క్యాపిటలిస్ట్ ప్రభుత్వం వచ్చిందని వివరించాడు. ఆరోజు కూడా ఆకాశం మేఘావృతమైంది. అప్పుడప్పుడూ చినుకులు రాలుతున్నాయి. మాటల్లోనే బుడాపెస్ట్ నడిబొడ్డున ఉన్న హీరోస్ స్క్వేర్ చేరుకున్నాం. 1896లో హంగరీ సహస్రాబ్ది సందర్భంగా ఇక్కడే ఓ స్మారక చిహ్నం నిర్మించారు. 1932లో దీనికి హీరోస్ స్క్వేర్‌గా నామకరణం చేశారు. నలుదిక్కులా అందమైన భవంతులతో, స్క్వేర్ మధ్యలో ఒక భారీ స్థూపంతో ఆకట్టుకునేలా ఉందీ ప్రదేశం. బుడాపెస్ట్‌లో చివరి రోజు సాయంత్రం మిత్రులమంతా డాన్యూబ్ నది ఒడ్డున కూర్చున్నాం. ప్రపంచంలోనే అత్యధికంగా.. పది దేశాల గుండా ప్రవహించే మహానదిలో నిర్మలంగా పారుతున్న ఆ నీటికేసి చూస్తే.. ఇజాల మత్తులో పడి మూర్ఖ? పుమానవులు ఈ నదిలో ఎంత నెత్తురు పారించారో కదా అనిపించింది. మనసు చివుక్కుమంది.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హొటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..**నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**ఝరపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.